
సాక్షి 24|7
పెద్దపల్లి
మంగళవారం 29-8-2017



త్వరలోనే కమిటీలు

- గ్రామస్థాయిలో 15, మండల, జిల్లాస్థాయిల్లో 24 మంది
- మహిళ రైతులకు మూడోవంతు ప్రాతినిధ్యం
- వచ్చే 9లోగా వేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు
- మంత్రి ఈటల అధ్యక్షతన నేడు కీలక సమావేశం

రైతు సమన్వయ సమితి (ఆర్‌ఎస్‌ఎస్) కమిటీల ఏర్పాటుకు కసరత్తు మొదలైంది. ఈ కమిటీల ఏర్పాటుకు విధివిధానాలు, మార్గదర్శకాలను సూచిస్తూ ఆదివారం పొద్దుపోయిన తర్వాత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే వానకాలం (ఖరీఫ్), యాసంగి (రబీ) సీజన్లలో సాగుచేసే రైతన్నలకు ఎకరానికి రూ.4 వేలు పెట్టుబడి కింద ప్రభుత్వం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు ముందుగానే రైతు సమన్వయ సమితిలను ఏర్పాటు చేయాలన్న నిర్ణయం మేరకు అధికారులకు ఉత్తర్వులు అందాయి. గ్రామస్థాయి కమిటీల్లో ఆ గ్రామంలో ఉండి సాగుచేసే 15 మంది రైతులకు అవకాశం కల్పిస్తారు. అలాగే మండల, జిల్లాస్థాయిల్లో 24 మంది చొప్పున రైతులతో కమిటీలు వేయనుండగా, ఈ కమిటీల్లో మూడో వంతు మహిళా రైతులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వం ఉత్తర్వులో సూచించింది. వచ్చే నెల 9లోగా కమిటీలను పూర్తి చేయాల్సి ఉండగా.. ఈ నెల 31న హైదరాబాద్‌లో వ్యవసాయశాఖ అన్నిస్థాయిల అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు.

-సాక్షిప్రతినిధి, కరీంనగర్

- వివరాలు 2లో

కోల్ వార్!



సింగరేణి ఎన్నికలకు సిద్ధం • గుర్తింపు కోసం సమాయత్తం • రంగంలోకి రాజకీయ పార్టీలు

సింగరేణి ఎన్నికల్లో రాజకీయ సందడి మొదలైంది. గుర్తింపు సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో కార్మిక సంఘాలకు ముందే రాజకీయ పార్టీలు సమాయత్త మవుతున్నాయి. అనడానికి గుర్తింపు 'కార్మిక సంఘం' ఎన్నికలైనా, రాజకీయ పార్టీల రంగప్రవేశంతో సింగరేణిలో కోల్ వార్ మొదలైంది. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ ఎన్నికలు ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. అధికార టీఆర్‌ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్‌తో పాటు, అన్ని పక్షాలకు అనుబంధంగా కార్మిక సంఘాలుండడంతో, పోరు రాజకీయ పార్టీల నడుమే నెలకొంది. - వివరాలు 2లో

-సాక్షి, పెద్దపల్లి

మినీ FOCUS

- వివరాలు 7లో

మూడో గడువూ సరిపోదు!

పోరాటం చేస్తావా?

ఎంపీ బాల్క సుమన్‌కు మాజీ ఎంపీ 'పొన్నం' సవాల్ -16

నిధుల్లేక.. నీరసించిన పాలన!



- జెడ్పీలో ఒక్కసారిగా నిధుల కోతతో అయోమయం
- రూ.125 కోట్ల 'సీనరేజ్' విడుదల అయ్యేదెప్పుడో..?
- ముందుకు కదలని దళితుల భూపంపిణీ
- నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

సాక్షిప్రతినిధి, కరీంనగర్:

స్థానిక సంస్థలకు అక్షయ పాత్రల ఉన్న జిల్లా ప్రజాపరిషత్ మూడేళ్లుగా నిధుల లేమితో కొట్టుమిట్టాడుతోంది. కేంద్ర ప్రభుత్వం పలు పథకాల ద్వారా జెడ్పీ నిధులను ఇవ్వకపోవడంతో పాలన నీరసించిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ఆయా గ్రాంటుల నుంచి వచ్చే నిధుల్లో కూడా కోత పెట్టడంతో జెడ్పీ పాలన అందరు ఉన్న అనాథలా మారింది. వచ్చే అరకొర నిధులు జీతాలు, జెడ్పీ నిర్వహణకే సరిపోతున్నాయి. ఏటా సుమారు 60 నుంచి 70 కోట్ల బడ్జెట్‌తో ఉండే జిల్లా పరిషత్‌కు ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండాపోయింది. గతంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పథకం(బీఆర్‌జీఎఫ్)కింద ఏటా జెడ్పీకి సుమారు రూ.28 కోట్ల వరకు నిధులు వచ్చేవి. 11వ ఆర్థిక సంఘం ద్వారా - మిగతా 4లో

ఊళ్లన్నీ అంకాపూర్ కావాలి

రైతులు ఆర్థికంగా ఎదిగేందుకే సంఘాలు

- వచ్చే జూన్ నుంచి కరువే ఉండదు
- కేసీఆర్ పాలన దేశానికి ఆదర్శం
- మాట తప్పని సర్కారు మాదే..
- ఆర్థిక శాఖ మంత్రి ఈటల



పెద్దపల్లి నియోజకవర్గ రైతు సంఘాల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

పెద్దపల్లిరూరల్: సంకల్పంతో శ్రమిస్తే సాధ్యం కానిది ఏమీ ఉండదు.. నిజామాబాద్ జిల్లాలోని అంకాపూర్ గ్రామ రైతులు ఇదే సంకల్పంతో తమకు తాముగా శ్రమించి ఆదర్శంగా నిలుస్తున్నారు. వారి స్ఫూర్తితో తెలంగాణలోని ఊళ్లన్నీ అంకాపూర్‌గా ఎదగాలని ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. పెద్దపల్లిలో సోమవారం రైతు సంఘాల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులు అన్ని విధాలుగా ఎదిగేందుకు సంఘం ఉండాలనే ఆలోచనతోనే సీఎం కేసీఆర్ గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘాలను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి పాటుపడుతున్నారన్నారు. రైతు సంఘాల ద్వారా రైతులకే వారి అవసరాలు తీరేలా రుణాలు తీసుకునేందుకు రూ. 500 కోట్ల సీడ్ మనీతోపాటు 6వేల కోట్ల రుణ సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. వచ్చే ఏడాది జూన్ నుంచి ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో కరువంటే తెలియని పరిస్థితి ఉంటుందన్నారు. తెలంగాణరాష్ట్రంలోనే కరీంనగర్‌ను వాటర్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. కాంగ్రెస్ పాలనలో పెద్దపల్లి ప్రాంతంలోని కాల్వశ్రీరాంపూర్, ఓదెల మండలాల చివరి రైతులకు నీరందే పరిస్థితి ఎప్పుడూ లేదని, తమ ప్రభుత్వం అలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటుందన్నారు. కాంగ్రెస్ నాయకులు చిల్లరగా మాట్లాడవద్దని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు, టీఎస్‌టీఎస్‌సీ చైర్మన్ చిరుమిల్ల రాకేశ్‌కుమార్, మాతాశిశు వికలాంగుల వృద్ధుల సంక్షేమ శాఖ పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల రీజినల్ మూల విజయారెడ్డి, ఆర్గనైజర్ గ్రంథాలయ చైర్మన్లు రఘువీర్‌సింగ్, ఏనుగు రవీందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్లు గుండేటి ఐలయ్య, రామచంద్రారెడ్డి, పాటకుల అనిల్, ఎంపీపీలు సారయ్యగౌడ్, గట్టు రమాదేవి, జెడ్పీటీసీ లంక సదయ్య, నాయకులు పల్లె రాములు, పరశరాములు పాల్గొన్నారు.

రైతుల కష్టం తెలిసిన సీఎం

సీఎం కేసీఆర్ స్వయంగా వ్యవసాయం చేశారని, రైతుల కష్టాలు తెలిసిన ఆయన వాటిని దూరం చేసేందుకే ప్రాజెక్టుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టారని ఎంపీ బాల్క సుమన్ అన్నారు. పంటలకు సాగు నీరే ప్రధానమని, నీరు అందుబాటులో ఉంచి రైతును రాజును చేస్తామన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అన్నదాతలకు అన్ని సౌకర్యాలను కల్పించిందని అన్నారు. ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ భూములున్న రైతులకు గెట్టు పంచాయతీలుంటాయని, ఇందుకు రెవెన్యూ అధికారులు రికార్డులు సరిగా రాయకపోవడమే కారణమని అన్నారు. రెవెన్యూ తప్పిదాలను గుర్తించి వాటిని సవరించుకునేందుకు రైతు సంఘాలు సహకరిస్తాయన్నారు. టీఎస్‌టీఎస్‌సీ చైర్మన్ చిరుమిల్ల రాకేశ్‌కుమార్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తన ఆలోచనలతో రైతుల్లో ధైర్యం నింపారని అన్నారు.

త్వరలో కమిటీలు

రెవెన్యూ ప్రక్షాళన, సమగ్ర భూసర్వే, రైతు సమన్వయ సమితిల ఏర్పాటు కార్యక్రమాలకు సీఎం కేసీఆర్ జిల్లాల వారీగా ఇన్‌చార్జీలను నియమించారు. ఇంతకుముందే ఈనెల 26న హైదరాబాద్ ప్రగతిభవన్‌లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించిన సీఎం.. భూ సర్వే, రైతు సమన్వయ సమితిల ఏర్పాటుపై వివరించారు. వచ్చే నెల 1 నుంచి 9 వరకు స్థానికంగా ఉండాలని కూడా ఆదేశించారు. ఈ మేరకు కమిటీల ఏర్పాటుకు కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటల రాజేందర్, రాజన్నసిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు ఐటీ, పురపాలకశాఖల మంత్రి కె.తారకరామారావులకు బాధ్యతలు అప్పగించారు. వీరే ఆయా జిల్లాల్లో గ్రామస్థాయి నుంచి మండల, జిల్లాస్థాయిల వరకు రైతు సమన్వయ సమితి కమిటీల సభ్యులు, రైతుల పేర్లు సిఫారసు చేస్తారు. కమిటీల సభ్యులను ప్రభుత్వం నామినేటెడ్ పద్ధతిన నియమించనుండగా, ఇన్‌చార్జీలుగా ఉన్న మంత్రులు సూచించిన వారికే కమిటీల్లో ప్రాతినిధ్యం దక్కనుంది. ఈ ప్రక్రియలో ఆయా జిల్లాల కలెక్టర్లు నోడల్ ఆఫీసర్లుగా ప్రభుత్వం నిబంధనలు పక్కాగా అమలయ్యేలా పర్యవేక్షణ చేయనున్నారు. ఇదిలా ఉండగా పూర్వ కరీంనగర్ పరిధిలోని కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో మొత్తం 61 మండలాల్లో 1,029 గ్రామ పంచాయతీలు ఉన్నట్లు రెవెన్యూ గణాంకాలు చెప్తున్నాయి. ఈ మేరకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల్లో మొత్తం 16,695 మందికి సభ్యులుగా నామినేటెడ్ ద్వారా అవకాశం దక్కనుంది. వచ్చే నెల 9లోగా ఆర్‌ఎస్‌ఎస్ కమిటీలు.. నేడు ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధుల భేటీ.. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సెప్టెంబర్ ఒకటి నుంచి 9 వరకు భూసర్వే పూర్తయ్యే వరకు నియోజకవర్గాల్లోనే ఉండాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఇటీవల సూచించిన విషయం తెలిసిందే. వచ్చే నెల 9లోగా గ్రామ, మండల, జిల్లాస్థాయి కమిటీలను కూడా వేయాలని ఆదేశించడంతో ప్రజాప్రతినిధులు పల్లెబాట పడుతున్నారు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో నాలుగు జిల్లా, 61 మండల, 1029 గ్రామ కమిటీలను నియమించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించిన ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లాలో రైతు అవగాహన సదస్సు నిర్వహించిన మంత్రి ఈటల రాజేందర్, మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఉమ్మడి జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం ఏర్పాటు చేశారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగే ఈ సమావేశానికి అందరూ హాజరు కావాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు మంత్రి కార్యాలయవర్గాలు సమాచారం అందించాయి.

'కోల్' వార్

సాక్షి, పెద్దపల్లి: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఆరో గుర్తింపు సంఘం ఎన్నికలకు కేంద్ర కార్మిక శాఖ ఆదేశాల మేరకు డిప్యూటీ చీఫ్‌లేబర్ కమిషనర్ ఈ నెల 21న షెడ్యూల్ ప్రకటించారు. సెప్టెంబర్ 14న నామినేషన్లతో ప్రక్రియ మొదలవుతుండగా, అక్టోబర్ 5న పోలింగ్ నిర్వహించనున్నారు. షెడ్యూల్ విడుదల కావడంతో రాజకీయ పార్టీలు పోరుకు సై అంటున్నాయి. సింగరేణి కార్మిక సంఘాల్లో ప్రస్తుత గుర్తింపు సంఘమైన టీబీజీకేఎస్‌తో పాటు హెచ్ఎంఎస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, టీఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూ, ఏఐఎఫ్‌టీయూలు ప్రధానంగా పోటీపడుతుంటాయి. ఇందులో టీబీజీకేఎస్ అధికార టీఆర్ఎస్‌కు అనుబంధం కాగా, కాంగ్రెస్‌కు ఐఎన్‌టీయూసీ, సీపీఐకి ఏఐటీయూసీ, సీపీఎంకు సీఐటీయూ, టీడీపీకి టీఎన్‌టీయూసీ అనుబంధ కార్మిక సంఘాలుగా ఉన్నాయి. దీనితో తమ కార్మిక సంఘాన్ని గెలిపించుకొనేందుకు అన్ని రాజకీయ పక్షాలు రంగంలోకి దిగుతున్నాయి.

రాజధానిలో మంతనాలు

గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా రాజకీయ పార్టీలు రాజధానిలో మంతనాలు సాగిస్తున్నాయి. టీబీజీకేఎస్ గెలుపు బాధ్యతను టీఆర్ఎస్ ఏకంగా స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలపై పెట్టింది. ఈ నెల 27న హైద్రాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో గుర్తింపు హోదాను నిలబెట్టుకోవడమే లక్ష్యంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పార్టీ మార్గనిర్దేశనం చేసింది. ఇదే క్రమంలో ఎన్నికలకు సంబంధించి ఇన్‌చార్జీలను టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు, ఎంపీ కవిత ప్రకటించారు. జిల్లాలోని ఆర్జీ-1, ఆర్‌జీ-2లకు రామగుండం ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఆర్‌జీ-3కి మంథని ఎమ్మెల్యే పుట్ట మధులను ఇన్‌చార్జీలుగా నియమించారు. సింగరేణిపై పట్టున్న చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర సలహాదారుడు గడ్డం వివేక్ సమన్వయ కర్తలుగా వ్యవహరిస్తారు. ఇక అధికార టీబీజీకేఎస్‌ను ఎలాగైనా దెబ్బతీయాలనే వ్యూహంతో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీలు కలిసి పోటీ చేయాలని దాదాపుగా నిర్ణయించాయి. నాలుగు రోజుల క్రితం హైదరాబాద్‌లో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ నాయకుల నడుమ చర్చలు జరిగాయి. బడికెల రాజలింగం, నర్సింహారెడ్డి, వై.గట్టయ్య లాంటి స్థానిక నాయకులు చర్చల్లో పాల్గొన్నారు. అలాగే టీఎన్‌టీయూసీ నాయకులు కూడా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో నాలుగు రోజుల క్రితం సమావేశమైనట్లు సమాచారం. మొత్తానికి కోల్‌వార్‌కు రాజకీయ పార్టీలు సై అంటుండడంతో సింగరేణిలో ఎన్నికల వేడి రాజుకొంటోంది.

ప్రత్యేక అధికారులను క్రమబద్ధీకరించాలి



ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

పెద్దపల్లిఅర్బన్: వేతన సవరణ చేసి సమస్యలు పరిష్కరించాలని డీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇనుగుర్తి గంగాధర్, గోల్కొండ శ్రీధర్‌లు మాట్లాడుతూ జీతాల పెంపుదలకు కేజీబీవీ సొసైటీ తీర్మానం చేసి రెండు నెలలు గడిచినా.. ఇంత వరకు ఉత్తర్వులు జారీచేయకపోవడం దారుణమన్నారు. ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులను, ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. 10వ పీఆర్‌సీ ఆధారంగా ఉద్యోగుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖలోని మహిళా ఉపాధ్యాయులకు వర్తించే ఆకస్మిక సెలవులకు వేతనాన్ని చెల్లించాలని, ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ఉద్యోగులకు హెల్త్‌కార్డులు ఇప్పించాలని, వేసవి సెలవులను పనిదినాలుగా గుర్తించి వేతనాన్ని ఇస్తూ, సెలవు దినాల్లో పనిచేస్తే మరుసటి రోజును సెలవు దినాలుగా ప్రకటించాలని కోరారు. ధర్నాకు జాక్ జిల్లా అధ్యక్షుడు కుంభాల సుధాకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సేపెల్లి రవీందర్ సంఘీభావం తెలిపారు. నిరసనలో సీతారాములు, లక్ష్మణ్, కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

'చెస్' అపార జ్ఞానం పెంచే క్రీడ



మాట్లాడుతున్న చైర్మన్ రాజయ్య

పెద్దపల్లి: అపార జ్ఞానం కలిగిన వారు మాత్రమే చెస్ క్రీడలో రాణించగలుగుతారని నగర పంచాయతీ చైర్మన్ ఎల్.రాజయ్య అన్నారు. చెస్ క్రీడాకారుల సంఘం ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి సోమవారం బహుమతులు అందించారు. రాజుల కాలంనాటి ఆట ఇప్పటికి సజీవంగా మిగిలి ఉందన్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన 135 మంది క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. హైదరాబాద్‌కు చెందిన తరుణ్‌కుమార్‌కు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి సురేశ్ దువ్వాలకు, మూడో బహుమతి గర్రెపల్లికి చెందిన జాడి కిషన్‌కు, నాలుగో బహుమతి రామకృష్ణకు, ఐదో బహుమతి కరీంనగర్‌కు చెందిన విశ్వనాథ్ ప్రసాద్‌కు అందజేశారు. బహుమతులతోపాటు విజేతలకు మెమొంటో, ధ్రువీకరణపత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డాల శ్రీనివాస్, కేవస్ ప్రసాద్, బాలకిషన్ జాకోటియా, మోసం అంజయ్యలు పాల్గొన్నారు.

ఆదివాసీ మహిళలపై రాజ్యహింస



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పౌరహక్కుల నాయకులు

పెద్దపల్లి: ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల్లోని ఆదివాసీ మహిళలపై పోలీసులు జరుపుతున్న ఆకృత్యాలను ప్రజాస్వామిక వాదులు ఖండించాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాదాన కుమారస్వామి, జిల్లా అధ్యక్షుడు దేవీప్రసాద్ కోరారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం హైదరాబాద్‌లో సెప్టెంబర్ 3న తలపెట్టిన అఖిల భారత సదస్సుకు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. ప్రజాఉద్యమాలపై ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజాస్వామిక హక్కుల సమన్వయ సంస్థ (సీడీఆర్‌వో) ఏర్పాటై పదేళ్లయిన సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సదస్సులో ఆదివాసీ హక్కుల కార్యకర్త సోనీసోరీ ప్రసంగిస్తారన్నారు. ప్రజా ఉద్యమంపై అణచివేత అనే అంశంపై క్రాంతిచైతన్య మాట్లాడతారన్నారు. ఇక్కడ జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘాల నాయకులు శ్రీపతి రాజగోపాల్, పుల్ల సుచరిత, వినోద్‌కుమార్, డి. రవికుమార్, టీపీఎఫ్ అధ్యక్షుడు గాండ్ల మల్లేశం, భూసాధన కమిటీ కన్వీనర్ గుర్రం రాజు, సుదర్శన్, గుమ్మడి కొమురయ్య, కియాజ్, డొంకెన రవి తదితరులు పాల్గొన్నారు.

suicide

మనస్తాపంతో వృద్ధురాలి బలవన్మరణం

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): భర్త అనారోగ్యంతో బాధపడుతుండడం చూడలేక భార్య మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడింది. ఎల్లారెడ్డిపేటకు చెందిన గుండారపు గాలవ్వ(60) అనే వృద్ధురాలు పలు ఆసుపత్రులు తిరిగినా భర్త ఆరోగ్యం బాగవడం లేదని సోమవారం ఇంట్లో పురుగుల మందు తాగింది. భర్త వెంకట్‌రెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందింది. మృతురాలి కుమారుడు కృష్ణారెడ్డి సింగిల్ విండో చైర్మన్. ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అవమానం భరించలేక..

కొడిమ్యాల(చొప్పదండి): దొంగతనం నేరం మోపారన్న అవమానం భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, బంధువుల వివరాల ప్రకారం.. నల్లగొండ గ్రామానికి చెందిన కూన లచ్చయ్య ఇనుప నాగలి 4 నెలల క్రితం పోయింది. నాగలిని అదే గ్రామానికి చెందిన కూన కొంరయ్య దొంగలించగా చూశామని కూన రవి, కూన లచ్చయ్య నేరం మోపారు. దీంతో కొంరయ్య(46) ఆదివారం రాత్రి పురుగుల మందు తాగాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య తెలిపారు.

కడుపు నొప్పి తాళలేక..

జూలపల్లి(పెద్దపల్లి): పెద్దాపూర్ అనుబంధ గ్రామమైన కల్లెంరెడ్డిపల్లెకు చెందిన బొడ్డెల్ల రేణుక(18) కడుపు నొప్పి తాళలేక ఆత్మహత్య చేసుకుంది. అధిక సంతానంతోపాటు పేదరికంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆ కుటుంబంలో చికిత్సకు సరైన డబ్బులు లేక స్థానికంగా చికిత్స పొందుతోంది. కడుపు నొప్పి అధికమై భరించలేక ఇంట్లో పురుగు మందు తాగగా.. చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. సోమవారం ఉదయం మృతిచెందింది. ఆమె తల్లి కాచమ్మ ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ రవీందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదం.. విషాదం

కాలేజీకి వెళ్తూ మృత్యుఒడిలోకి..

- ➯ బైక్‌ను ఢీకొన్న టిప్పర్
- ➯ బాలుడి దుర్మరణం
- ➯ మరొకరికి తీవ్ర గాయాలు

పాలకుర్తి(రామగుండం): కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇట్టవేని సదయ్య–స్వరూప దంపతులకు శ్రీనివాస్(19), కుమార్(16), దేవేందర్(13) సంతానం. సదయ్య మూడేళ్ల క్రితం ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లాడు. దీంతో స్వరూప స్థానికంగా వ్యవసాయం చేస్తూ కుమారులతో కలిసి జీవిస్తోంది. ముగ్గురు కుమారుల్లో రెండో కుమారుడు కుమార్ మొదటి నుంచి చురుకైనవాడు. తల్లికి అన్ని పనుల్లో ఆసరాగా ఉండేవాడు.

పది రోజుల క్రితమే..

పదోతరగతి పూర్తి చేసుకున్న కుమార్ పది రోజుల క్రితమే పెద్దపల్లిలోని ఓ ప్రైవేటు ఐటీఐ కాలేజీలో చేరాడు. కాలేజీకి వెళ్లేందుకు బస్సు కోసమని గ్రామ స్టేజీ వద్దకు వచ్చాడు. అప్పటికే బస్సు వెళ్లిపోవడంతో నిరీక్షిస్తున్నాడు. ఇంతలో గ్రామానికి చెందిన గోంద్ర లింగయ్య తన ద్విచక్రవాహనంపై పెద్దపల్లికి వెళుతున్నాడు. గమనించిన కుమార్ స్టేజీ వద్ద లిఫ్ట్ అడిగి ఎక్కాడు. అనంతరం బైక్ ముందుకు కదులుతున్న తరుణంలోనే వెనకనుంచి వేగంగా వచ్చిన టిప్పర్ బైక్‌ని ఢీకొట్టడంతో బైక్‌తో సహా వారు రోడ్డుపై పడిపోయారు. వారిపైనుంచి అది దూసుకెళ్లడంతో కుమార్ తల భాగం పూర్తిగా నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే దుర్మరణంపాలయ్యాడు. లింగయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. బసంత్‌నగర్ 108 సిబ్బంది చికిత్స నిమిత్తం లింగయ్యను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించింది.


రహదారిపై గ్రామస్తుల ఆందోళన


కుమార్(ఫైల్)

> తండ్రి ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లాడు. ఇంటి వద్ద తల్లికి ఆసరాగా ఉంటున్న కొడుకు ఇటీవలే కోటి ఆశలతో కాలేజీలో చేరాడు. కాలేజీకి వెళ్లేందుకు సిద్ధమై బస్సు కోసం బస్టాండ్‌కు వచ్చాడు. అప్పటికే బస్సు వెళ్లిపోవడంతో లిఫ్ట్ అడిగి బైక్ ఎక్కాడు. ఒక్క నిమిషం అయిందో లేదో వెనకనుంచి వేగంగా వచ్చిన టిప్పర్ మృత్యుశకటంగా మారి వారిపై నుంచి దూసుకెళ్లింది. సంతోషంగా కాలేజీకి బయలుదేరిన ఆ బాలుడు అంతలోనే అనంతలోకాలకు వెళ్లిపోయాడు. హృదయ విదారకమైన ఈ సంఘటన పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామ స్టేజీ వద్ద సోమవారం జరిగింది.

మిన్నంటిన రోదనలు

మృతదేహం వద్ద మృతుడి తల్లి, సోదరులు విలపించిన తీరు కలచివేసింది. లేత వయస్సులోనే అకాల మరణం చెందిన కుమార్‌ను చూసి గ్రామస్తులంతా రోదించారు. దీంతో కొత్తపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

లారీ కోసం ఆందోళన

లారీని గుర్తించి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు రోడ్డుపై ఆందోళన చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించేందుకు వచ్చిన బసంత్‌నగర్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. లారీని గుర్తించేవరకు శవాన్ని తీసేది లేదని గ్రామ మహిళలు, యువకులు రోడ్డుకు అడ్డంగా బైఠాయించి నిరసన చేపట్టారు. దీంతో రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. ధర్మారం ఎస్సై బాబురావు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా.. వారు వినిపించుకోలేదు. చివరకు అదే రహదారిపై సమీపంలోని రామారావుపల్లి గ్రామ కూడలిలో ఉన్న సీసీ కెమెరాల పుటేజీల ఆధారంగా పోలీసులు చొప్పదండి ప్రాంతం నుంచి కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కంకర తరలిస్తున్న ఓ కంపెనీకి చెందిన లారీగా గుర్తించి మంథని సమీప ప్రాంతంలో దాన్ని పట్టుకుని బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం గ్రామస్తులు మృతుడి కుటుంబానికి రూ.10లక్షల పరిహారమివ్వాలని డిమాండ్ చేస్తూ రహదారిపై టెంట్ వేసి బైఠాయించారు.

పోలీసుల హామీ

పెద్దపల్లి ఎస్సై జగదీష్‌తోపాటు డిస్ట్రిక్ గార్డులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. కేశోరాం సిమెంట్ పర్మినెంట్ కార్మిక సంఘం అధ్యక్షుడు కౌశికహరి లారీ యజమానితో ఫోన్లో మాట్లాడారు. మృతుడి కుటుంబానికి పరిహారం చెల్లించాలని కోరగా.. చర్చలకు ఒప్పుకున్నారు. పోలీసుల హామీ మేరకు గ్రామస్తులు మృతదేహాన్ని మార్చురీకి తరలించేందుకు అంగీకరించారు. అనంతరం మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.

విధులు ముగించుకొని వస్తూ అనంతలోకాలకు..

- రోడ్డు ప్రమాదంలో వాచ్‌మెన్ మృతి

శంకరపట్నం(మానకొండూర్): శంకరపట్నం మండలం ఏరడపెల్లి గ్రామ శివారులో రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరొకరు గాయాలతో బయటపడ్డారు. ఏరడపెల్లి గ్రామానికి చెందిన దూడం రాజమౌళి(47), కనకం భూపతి తిమ్మాపూర్ మండలం శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నారు. కాలేజీలో విధులు ముగించుకొని బైక్‌పై తిమ్మాపూర్ నుంచి ఏరడపెల్లి వస్తున్నారు. శివారులోకి రాగానే ఎదురుగా వస్తున్న బైక్.. కనకం భూపతి మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్ వెనక కూర్చున్న దూడం రాజమౌళి రోడ్డుపై పడ్డాడు. ఏరడపెల్లి గ్రామానికి చెందిన కొయ్యడ రాములు ట్రాక్టర్ రాజమౌళిపై నుంచి దూసుకెళ్లింది. రాజమౌళి తీవ్రంగా గాయపడగా.. కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు.

యజమాని ఇంటి ఎదుట ఆందోళన

రాజమౌళి మృతికి ట్రాక్టర్ యజమాని కొయ్యడ రాములు కారణమంటూ సోమవారం రాజమౌళి మృతదేహాన్ని ట్రాక్టర్ యజమాని ఇంటి ఎదుట ఉంచి బంధువులు, గ్రామస్తులు ఆందోళన చేశారు. రాజమౌళి పద్మశాలి కులస్తుడు కావడంతో టేలర్ వృత్తి చేపట్టాడు. గ్రామంలో టేలర్ వృత్తి ఆదరణ లేక కుటుంబ పోషణకు కొన్నేళ్లు గ్రామాలు తిరిగి చీపుర్లు అమ్ముకున్నాడు. రాజమౌళికి భార్య శోభ, కూతుళ్లు రజిత, సుప్రియ ఉన్నారు. పెద్ద కూతురు రజిత వివాహం 2014లో జరిగింది. ఏడాదిగా తిమ్మాపూర్ మండలం శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కాలేజీలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. ఇదే గ్రామానికి చెందిన కనకం భూపతి సైతం కాలేజీలో వాచ్‌మెన్‌గా పని చేస్తుండగా.. తిగిరి ఇంటికి వస్తుండగా రాజమౌళి మృతిచెందాడు. ట్రాక్టర్ యజమాని పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మృతదేహంతో ఆరు గంటలు ఆందోళన చేశారు. పోలీసులు, గ్రామస్తులకు తోపులాట జరిగింది. మృతుడి భార్య, కూతుళ్లతో హుజూరాబాద్ రూరల్ సీఐ రవికుమార్, ఎస్సై శ్రీను మాట్లాడారు. ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేస్తామని, పరిహారం ఇప్పించలేమని సీఐ చెప్పారు. బీమా వచ్చేలా న్యాయం చేస్తామనే హామీతో ఆందోళన విరమించారు.


ట్రాక్టర్ యజమాని ఇంటి ఎదుట ఆందోళన చేస్తున్న బంధువులు, గ్రామస్తులు

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

కరీంనగర్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

[illegible]

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు:
సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు
మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో సోమవారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	05	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	34	750
నందీశ్వర సాధారణ	39	350
రాజేశ్వరపురం ఏసీ	03	750
రాజేశ్వరపురం సాధారాణ	05	350
లక్ష్మీగణపతి	38	250
పార్వతీపురం స్పెషల్	34	500
పార్వతీపురంసాధారణ	42	200
శివపురం	45	150
శంకరపురం	59	50

ఆర్జిత సేవలు, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.
– వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	80	బోన్‌లెస్	:	350
చికెన్	:	130	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	160			- కరీంనగర్

నిధుల్లేక.. నీరసించిన పాలన!

▶మొదటిపేజీ తరువాయి

సుమారు రూ.20 నుంచి 30 కోట్ల వరకు నిధులు వచ్చేవి. ఈ నిధులకు తోడు జెడ్పీ జనరల్ ఫండ్, సీనరేజ్ గ్రాంటు, తలసరిగ్రాంటు నిధులతోపాటు తదితర నిధులు వచ్చేవి. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్‌డీఏ ప్రభుత్వం బీఆర్‌జీఎఫ్ పథకాన్ని పూర్తిగా రద్దు చేయగా, 14వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా గ్రామపంచాయతీలకే పంపిణీ అందిస్తోంది. మండల, జిల్లా పరిషత్‌లకు రూపాయి కూడా కేటాయించకపోవడంతో నిధులు లేక జెడ్పీ నిర్వీర్యమవుతోంది. దీంతో జిల్లా పరిషత్ సమావేశాలు నామమాత్రంగా మారాయి. చివరి సమావేశం జూన్ 3న నిర్వహించగా.. పూర్వ కరీంనగర్ నుంచి విడిపోయిన ఏడు జిల్లాల ప్రజాప్రతినిధులు, అధికారులు సరిగా హాజరు కావడం లేదు. ఈ సారైనా పూర్తిస్థాయిలో ప్రజాప్రతినిధులు, అధికారులు వస్తారన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

నిధుల కొరత: జిల్లాల పునర్విభజన అనంతరం మూడోసారి ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం జెడ్పీ సమావేశ మందిరం వేదికగా జరుగనుంది. పునర్విభజన అనంతరం నిధుల లేమి.. కొత్త పరిపాలన.. అభివృద్ధి పనులు గాడిలో పడకపోగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఎక్కడి సమస్యలు అక్కడే మిగిలిపోయాయి. దళితులకు భూ పంపిణీ ముందుకు కదలడం లేదు. నిరుద్యోగులకు ఆశలు రేపిన సబ్సిడీ రుణాల ఊసే లేదు. డబుల్ బెడ్‌రూం నిర్మాణం కలగానే మారింది. స్థానిక సంస్థలకు నిధులు లేక నీరసించిపోతున్నాయి. ఈ సమావేశం వేదికగా ఈ అంశాలపై ఎలాంటి చర్చ నిర్వహిస్తారనే ఆసక్తి నెలకొంది.

ముందుకు కదలని భూ పంపిణీ..: తెలంగాణ సర్కారు చేపట్టిన దళితుల భూ పంపిణీ ఒక అడుగు ముందుకు నాలుగడుగులు వెనక్కు అన్న చందంగా తయారైంది. పంపిణీకి సరిపడా ప్రభుత్వ భూములు లేక ప్రైవేటు భూములు కొనుగోలు చేయలేని పరిస్థితులు మూడెకరాల భూపంపిణీకి ఆటంకంగా మారింది. జిల్లాలో 1.77 లక్షల ఎస్సీ కుటుంబాలుండగా అసలు భూమిలేని వారు 1.50 లక్షల కుటుంబాలున్నాయి. కరీంనగర్ మినహా 12 నియోజకవర్గాల్లో 16 గ్రామాలను ఎంపిక చేసి 122 మంది లబ్ధిదారులను గుర్తించి 307.57 ఎకరాల భూ పంపిణీ పత్రాలు అందజేశారు. అందుకోసం రూ.8,42,69,741 నిధులు వెచ్చించారు. ఆ తర్వాత మరో 94 మంది లబ్ధిదారులను గుర్తించారు. మొత్తంగా ఇప్పటివరకు 558 ఎకరాల 29 గుంటలను గుర్తించి 216 మందికి భూపంపిణీ పత్రాలు అందజేశారు. 339.42 ఎకరాల ప్రైవేట్ భూమిని రూ.12.72 కోట్లతో కొనుగోలు చేసి 163 మంది లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. 119.28 ఎకరాల ప్రభుత్వ భూమిని 53 కుటుంబాలకు అందజేశారు.

పత్తాలేని సీనరేజ్ నిధులు..: ఉమ్మడి జిల్లాలో గ్రానైట్ పరిశ్రమ, సింగరేణి బొగ్గు గనులు, ఇసుక క్వారీలు ఉండడంతో ప్రభుత్వానికి పెద్దమొత్తంలో సీనరేజ్ ఆదాయం సమకూరుతుంది. సీనరేజ్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తన వాటాకు పోను గ్రామపంచాయతీలకు 25 శాతం, మండల పరిషత్‌లకు 50 శాతం, జెడ్పీకి 25 శాతం చొప్పున నిధులను విడుదల చేసేది. స్థానికంగా ఉన్న ఇసుక క్వారీల ద్వారా మాత్రమే సమకూరే ఆదాయం నుంచి కొద్ది మొత్తంలో జిల్లా పరిషత్‌కు నిధులు సమకూరుతున్నాయి. ఇసుక క్వారీల ద్వారా జిల్లా నుంచి ప్రభుత్వానికి 2015–16లో రూ.30 కోట్ల 66 లక్షల 77 వేలు సమకూరగా, ఇందులో రెండున్నర కోట్ల మాత్రమే జెడ్పీకి విడుదలయ్యాయి. జిల్లాలో ఏటా గ్రానైట్, బొగ్గుగనుల ద్వారా రూ.190 కోట్ల ఆదాయం సమకూరుతోంది. దీనిలో జిల్లా పరిషత్ వాటా మాత్రం కొన్ని సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో జిల్లా పరిషత్ నిధుల లేమితో కొట్టుమిట్టాడుతోంది.

నత్తనడకన స్వయం ఉపాధి రుణాలు..: ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్‌ల ద్వారా నిరుద్యోగ యువతకు సబ్సిడీ రుణాలిచ్చేందుకు దరఖాస్తులు స్వీకరించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయి 14 నెలలు గడుస్తున్నా మంజూరు నత్తనడకన సాగుతోంది. సబ్సిడీ పెద్దఎత్తున వ స్తుందని ఆశించిన లబ్ధిదారులకు ఎదురుచూపులు తప్పడం లేదు. లబ్ధిదారులు బ్యాంకు ష్యూరిటీ కోసం అప్పులు తెచ్చి డిపాజిట్లు చేసినా నిధులు రాకపోవడంతో నిరాశ వ్యక్తం చేస్తున్నారు. స్వయం ఉపాధి రుణాలదీ అదే తీరు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు కేవలం 4,939 యూనిట్లు మంజూరయ్యాయి. రూ.45.32 లక్షల సబ్సిడీ మంజూరు చేసింది. కేవలం 462 మందికి మాత్రమే లక్ష లోపు రుణాలు మంజూరయ్యాయి. రూ.5 కోట్ల సబ్సిడీ నిధులు మాత్రమే మంజూరయ్యాయి. ఉమ్మడి జిల్లాలో 4.472 యూనిట్లకు సబ్సిడీ నిధులు రావాల్సి ఉంది. రూ.40.28 కోట్ల వరకు నిధులు విడుదలకు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

రైతు సమన్వయ సమితిలపై చర్చించే అవకాశం..: వచ్చే ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో సాగు చేసే రైతులకు ఎకరానికి రూ.4 వేలు పంపిణీ చేయడం కోసం ప్రభుత్వం ఇప్పటి నుంచే కసరత్తు చేస్తోంది. ఇందుకోసం వచ్చే నెల 1 నుంచి 9 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో రైతు సమన్వయ సమితిల పేరిట కమిటీలు వేయనున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జరిగే ఈ నియామకాల కోసం కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలకు ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు ఐటీ మంత్రి కేటీఆర్‌లను సీఎం కేసీఆర్ ఇన్‌చార్జీలుగా నియమించారు. ఈ కార్యక్రమం సక్సెస్ కోసం మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో ఉదయమే జెడ్పీ సర్వసభ్య సమావేశం జరగనుండగా, ఈ సమావేశంలోనూ రైతు సమన్వయ సమితిలపై చర్చించే అవకాశం కూడా ఉంది. వీటన్నింటి నేపథ్యంలో మంగళవారం జరిగే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం కీలకం కానుండగా, పలు అంశాలపై చర్చ, వాటికి పరిష్కార మార్గాలు సమీక్షించే అవకాశం ఉందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.



చికెన్ (సుగుణ) స్కిన్ 130 స్కిన్‌లెస్ 140

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..

పెద్దపల్లి : 90102 77735
పెద్దపల్లి టౌన్ : 9494494498
పెద్దపల్లి అర్బన్ : 9393746070
పెద్దపల్లి రూరల్ : 97053 46653
సుల్తానాబాద్ : 9949627020
గర్రెపల్లి : 9494722433
కాల్వశ్రీరాంపూర్ : 97053 46655
ఎలిగేడు : 97053 46657
జూలపల్లి : 94419 25698
ఓదెల : 9963 557644
ధర్మారం : 9705346606

ప్రసూతి సేవల్లో నిర్లక్ష్యం

- పురిటి నొప్పులతో తల్లడిల్లారు..
- గంటలకొద్ది బెంచీలపైనే గర్భిణుల నిరీక్షణ
- పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల తీరిది..
- పట్టించుకోని అధికారులు

పెద్దపల్లిటౌన్: నేనువోత బిడ్డో..సర్కారు దవఖానకు.. అనే రోజులను తమ ప్రభుత్వం తెచ్చింది..పేద, మధ్య తరగతి కుటుంబాల వారు ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చేలా సౌకర్యాలు కల్పించామని ఎంపీ సుమన్ కొద్దినెలల క్రితమే అన్న మాటలివి. కానీ సాక్షాత్తు జిల్లా కేంద్రం ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసూతికోసం వచ్చిన ఎనిమిది మంది గర్భిణులు గంటల తరబడి బెంచీలపై నిరీక్షించి నీరసించిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. జిల్లాలోని పలు ప్రాంతాల గర్భిణులు డెలివరీకోసం వచ్చారు. పరీక్షలు చేసి, ప్రసూతికోసం వైద్య సిబ్బంది ఏర్పాట్లు చేశారు. ఆపరేషన్ చేసే సమయానికి డాక్టర్ లీలా అందుబాటులో లేకుండాపోయారు. దీంతో చేసేదేమీ లేక ప్రసూతి కోసం వచ్చిన గర్భిణులను ఆపరేషన్ థియేటర్ వరండా ఎదుట బెంచీలపై కూర్చొబెట్టారు. డాక్టర్ రావడం ఆలస్యం కావడంతో పురిటినొప్పులతో రెం డున్నర గంటలపాటు నరకయాతన అనుభవించారు. బంధువులు సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. అత్యవసర పరిస్థితిలో డాక్టరు లేకపోవడం ఏమిటని, ప్రాణం మీ దికి వస్తే ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. సమాచారం తెలుసుకున్న వైద్యురాలు మధ్యాహ్నం సమయంలో ఆస్పత్రికి చేరుకున్నారు. మెరుగైన వైద్యంఅందిస్తున్నామని సూపరింటెండెంట్ సమర్థించుకున్నారు.



వైద్యురాలు రాకపోవడంతో ఆపరేషన్‌కోసం ఎదురు చేస్తున్న గర్భిణులు



ఓపీకోసం అవస్థలు

అస్తవ్యస్త నిర్వహణ..అసౌకర్యాలు

ప్రభుత్వ ఆస్పత్రిలో సమస్యలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం రోజుకో రకం రంగు బెడ్‌షీట్లను పడకలపై వేయాలని చెబుతుంటే ఇక్కడ మాత్రం ప్రసూతి కోసం వచ్చిన మహిళల వార్డులో చిరిగిన పరుపులు, కనీసం బెడ్‌షీట్లు లేక బంధువులే ఇంటి నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆస్పత్రి వద్ద వాహనాల పార్కింగ్‌కు పర్యవేక్షణ లేక పోవడంతో ఇష్టారా జ్యంగా వాహనాలు నిలిపి అత్యవసర సమయంలో వచ్చిన వారికి ఇబ్బందులు ఎదురయ్యేలా చేస్తున్నారు.



వార్డులో బెడ్ షీట్లులేక సొంత చెద్దర్లతో సర్దుకుంటున్న రోగులు..పక్కన చిరిగిన బెడ్

మనుషుల్లా చూడడం లేదు



కనగర్తికి చెందిన మా సోదరుడి భార్యను ప్రసవం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చాం. మంచిగా వైద్యం చేస్తున్నారని చెప్పి తీసుకువచ్చా. టైంకు వైద్యురాలు రాలేదు. గంటల తరబడి ఎదురుచూశాం.

- భాగ్యలక్ష్మి, క్రిష్టియన్ కాలనీ, పెద్దపల్లి

దవఖానాపై నమ్మకం కలిగించాలి



దవఖానలో గర్భిణులకు మంచిగా చూసుకుంటారంటే నా బిడ్డను ఇక్కడికి తీసుకువచ్చిన. రెండు గంటలకుపైగా డాక్టరు లేదని పరేషాన్ చేసింట్రు. మధ్యాహ్నం డాక్టరు వచ్చింది. అంతసేపు నా బిడ్డ తన్లాట చూడలేక పోయిన.

- పసుపునూటి శారద,బండారికుంట

మెరుగైన వైద్యమే అందిస్తున్నాం



మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెరగుతోంది. డాక్టరు కొంత ఆలస్యంగా వచ్చిన మాట వాస్తవమే. ఇకపై ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తాం.

- రవీంద్ర, ఆసుపత్రి సూపరింటెండెంట్



పెద్దపల్లి నుంచి చందపల్లికి వెళ్లే మార్గంలోని లోలెవల్ కాజ్‌వేతో జనం ఇబ్బందులకు గురవుతున్నారు. చిన్నపాటి వర్షానికే కాజ్‌వే నీరు దాటలేక పోతున్నారు. సెకిల్, ద్విచక్ర వాహనదారులు, బాటసారులకు అవస్థలు తప్పడం లేదు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010277735

న్యూస్ బాక్స్

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

పెద్దపల్లి: వివిధ మండలాల్లోని నలుగురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను సోమవారం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పంపిణీ చేశారు. ధూళికట్టకు చెందిన ఎల్. రమేశ్‌కు రూ. 60వేలు, కాసులపల్లి స్వప్నకు రూ. 50వేలు, పెద్దపల్లి సత్యనారాయణకు రూ. 10వేలు, ఇదులాపూర్ ఓదెలుకు రూ. 20వేల చొప్పున చెక్కులు అందించారు. వైస్ ఎంపీపీ దాసరి చంద్రారెడ్డి, నాయకులు పురుషోత్తం, మోహన్‌రావు, రాజు, పరశరాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హరితహారంలో అందరూ భాగస్వాములు కావాలి

కాల్వశ్రీరాంపూర్: హరితహారంలో అందరూ భాగస్వాములు కావాలని ఎంపీపీ సారయ్యగౌడ్, జెడ్పీటీసీ లంక సదయ్య అన్నారు. సోమవారం కాల్వశ్రీరాంపూర్‌లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో టేకు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏవో కమలాకర్, సర్పంచు సతీశ్, ఎంపీటీసీ మొండయ్య, ఏఈవోలు రమేశ్, సంధ్య, శ్రీనివాస్, రాజు, పూర్ణచందర్, నాయకులు కేతిపల్లి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

సబ్ జూనియర్ జూడోపోటీలకు ఎంపిక

ధర్మారం: పత్తిపాక జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ జూడో పోటీలకు ఎంపికై నట్లు పీఈడీ సత్యనారాయణ తెలిపారు. హారిక, మనోజ్‌కుమార్, మైత్రి, లావణ్య, వినయ్, అనుదీప్, సౌమ్య, సోను, రాజశేఖర్,అనూష, వంశీరెడ్డి, మహేందర్ ఎంపికయ్యారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ నుంచి ఓదెలకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని కాల్వశ్రీరాంపూర్ పోలీసులు ఆదివారం రాత్రి పందిల్ల వైపు వెళ్లే రహదారిలో పట్టుకున్నారు. ఏడు క్వింటాళ్ల రేషన్ బియ్యం, ఆటోను స్వాధీనం చేసుకున్నామని, అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఓదెలకు చెందిన వెకటస్వామి, రమేశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై షేక్‌జాన్‌పాషా తెలిపారు.

కోర్టు ఆదేశాలతో గోడ పునర్‌నిర్మాణం

పెద్దపల్లిటౌన్: కోర్టు ఆదేశాలతో గోడను నగర పంచాయతీ అధికారులు పునర్ నిర్మించారు. ప్రణాళిక లేకుండా నగరంలో రోడ్ల విస్తరణ పేరుతో అడ్డగోలు కూల్చివేతలకు పాల్పడగా బాధితులు కోర్టును ఆశ్రయించారు. పట్టణంలోని మజీద్ కూడలి నుంచి చందపల్లికి వెళ్లే రోడ్డు వరకు పంచాయతీ తీర్మానం లేకుండానే అర్ధరాత్రి నిర్మాణాలు కూల్చివేశారు. బాధితులు గౌతమ్ చంద్ జైన్, పెద్ది లక్ష్మినర్సయ్య హైకోర్టును ఆశ్రయించారు. కట్టడాలను యథాస్థితిలో ఉంచాలని అధికారులను ఆదేశిస్తూ స్టే విధించింది. పట్టించుకోని పాలకవర్గం, అధికారులు ఆదేశాలను ధిక్కరించి నిర్మాణాలు కూల్చివేశారు. మళ్లీ కోర్టును ఆశ్రయించడంతో పంచాయతీకి నోటీసులు జారీ చేయగా 15 రోజుల్లో పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చి కూల్చిన భాగాన్ని తిరిగి నిర్మించారు.



గోడను నిర్మిస్తున్న కూలీలు (ఫైల్)

విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ హైస్కూల్లో సోమవారం విద్యార్థులకు ఎంపీపీ సారయ్య గౌడ్, జెడ్పీటీసీ లంక సదయ్య కళ్లద్దాలు పంపిణీ చేశారు. సర్పంచు మాదాసు సతీష్, హెచ్ఎం పద్మ, ఎస్ఎంసీ చైర్మన్ స్వామి, హెచ్ఎం పద్మ, మాజీ సర్పంచు కారుపాకల స్వామి, అప్తాల్మజిస్టు రాజేశ్వర్‌రావు, పీఈటీ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

పరిశుభ్రంగా ఉంచండి



పెద్దపల్లిలోని కూరగాయల మార్కెట్ ఆవరణ అపరిశుభ్రతకు నిలయమైంది. కుళ్లిన, పాడైన కూరగాయలను మార్కెట్ లోనే పడేస్తుండడంతో పశువులు, పందులు తిరుగుతుండడం ఇబ్బందిగా మారింది. మార్కెట్‌లోకి ప్రవేశించే దారుల్లో సైకిళ్లను నిలిపి ఉంచడం, వ్యర్థాలను పారేస్తుండడం వల్ల నడిచేందుకు అవస్థలు పడాల్సిన పరిస్థితులున్నాయి. నగరపంచాయతీ అధికారులు మార్కెట్‌ను పరిశుభ్రంగా ఉంచేలా దృష్టిసారించాలి.

- రత్నాకర్, పెద్దపల్లి

25న బీసీ ఉద్యమ మూడో దశాబ్ది ఉత్సవాలు

- సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రాజు


మాట్లాడుతున్న శ్రీధర్‌రాజు

కరీంనగర్‌సిటీ: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1988 నుంచి ఇప్పటివరకు జరిగిన బీసీ ఉద్యమ మూడు దశాబ్దాల ఉత్సవాలను సెప్టెంబర్ 25న ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రాజు, జిల్లా అధ్యక్షుడు సింహరాజు కోదండరాములు తెలిపారు. మూడు దశాబ్దాల ఉద్యమాలతో కూడిన బీసీ గర్జన ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక సంచికలో ఇప్పటివరకు జరిగిన ప్రతి బీసీ ఉద్యమం సాధించిన విజయాలు, ఉద్యమంలో పాల్గొన్నవారి వివరాలతో సంచికను రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక బీసీ గర్జనలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బీసీ ప్రజాప్రతినిధులు, బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ మేధావులు, మాజీ బీసీ ప్రజాప్రతినిధులందరి అభిప్రాయాలను ఉంచుతామన్నారు. ఉత్సవాలకు త్వరలోనే నిర్వహణ కమిటీని అన్ని జిల్లాల బీసీ సంఘాల నాయకులతో ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్, కరీంనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు విష్ణు, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు రణధీర్‌సింగ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

30న ప్రవేశ పరీక్ష

రామగుండం: కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయాల్లో 94 సీట్లను భర్తీ చేయనున్నట్లు సోమవారం రీజినల్ కోఆర్డినేటర్ ఆర్.అనంతలక్ష్మి తెలిపారు. 2017–18వ విద్యాసంవత్సరంలో 5వతరగతిలో విద్యనభ్యసించే బాలికలు ఈనెల 30న కరీంనగర్‌లోని చింతకుంటలో ఉదయం 10గంటలకు నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని సూచించారు. సాయంత్రం 4గంటలకు ఎంపిక ఉంటుందన్నారు.

స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన సర్కార్

పీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్


మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

సుల్తానాబాద్(పెద్దపల్లి): రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని కరీంనగర్ మాజీ ఎంపీ, పీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 13, 14 ఆర్థిక సంఘం నిధులు కేంద్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు కేటాయించగా.. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు మళ్లించుకుందని ఆరోపించారు. 73, 74 రాజ్యాంగ సవరణ పంచాయతీరాజ్ ప్రజాప్రతినిధుల హక్కులు, విధులు కేటాయించాయని, వాటిని సర్కార్ నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. సీనరేజ్ నిధులతోపాటు పలు రకాల నిధులను పంచాయతీల్లో జమ చేయకుండా ఫ్రీజింగ్ పేరిట ప్రజాప్రతినిధులను ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. కరీంనగర్ మెడికల్ కాలేజీ కోసం పోరాటం చేయడంతో ప్రభుత్వంలో కదలిక వచ్చిందని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రాగానే వారం రోజుల్లో మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేస్తామని అన్నారు. సింగరేణి ఎన్నికల్లో గతంలో ఇచ్చిన వాగ్దానాలు ఒక్కటి నెరవేరలేదని అన్నారు. సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్యగౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం రమేశ్, యూత్ మండల అధ్యక్షుడు బొంగోని అనిల్‌గౌడ్, నాయకులు పొన్నం సత్యంగౌడ్, శంకర్ పాల్గొన్నారు.

'కళలు' పల్లెల నుంచి ఆవిర్భవించినవే

- జిల్లా సమాచార ఉప సంచాలకుడు వెంకటేశ్వర్‌రావు

వీణవంక(హుజూరాబాద్): జానపద కళలన్నీ పల్లెల నుంచే ఆవిర్భవించాయని జిల్లా సమాచార ఉప సంచాలకుడు వెంకటేశ్వర్‌రావు అన్నారు. సాంస్కృతిక సంస్థలు, కళాకారుల సమాఖ్య ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని చల్లూరు గ్రామంలో గల వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ వేడుకలు నిర్వహించారు. 30ఏళ్లుగా జిల్లా సాంస్కృతిక కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం, గ్రామీణ ప్రాంతంలోని కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. అంతకుముందు కళాకారుల ఆధ్వర్యంలో చల్లూరులో భారీ ర్యాలీ చేపట్టారు. కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. వివిధ రంగాల్లోని 30మంది కళాకారులను 'గ్రామీణ కళాసమాఖ్య' అవార్డులతో సత్కరించారు. జిల్లా సాంస్కృతిక సంస్థల సమాఖ్య అధ్యక్షుడు వైఎస్‌శర్మ, రంగస్థల జిల్లా అధ్యక్షుడు సుధాకర్, డివిజన్ కళాకారుల జేఏసీ అధ్యక్షుడు తాండ్ర శంకర్, ఎంపీపీ కర్ర జయ, ఎంపీడీవో భాస్కర్, రచయితలు దేవేందర్, నాగేంద్ర శర్మ, వడ్నాల కిషన్, సర్పంచ్ కాదాసు రాజమల్లయ్య, ఉప సర్పంచ్ ఎనగంటి శ్రీనివాస్, నృత్య కళాకారులు పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్, హ్యాండ్‌బాల్ పోటీలు


తలపడుతున్న క్రీడాకారులు

కరీంనగర్‌స్పోర్ట్స్: కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల కళాశాలల క్రీడాసమాఖ్యల ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో అండర్–19 బాల బాలికల వాలీబాల్, హ్యాండ్‌బాల్, టెన్నికాయిట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి పెద్దఎత్తున క్రీడాకారులు హాజరయ్యారు. వాలీబాల్ పోటీల్లో 26, హ్యాండ్‌బాల్‌లో 26 జట్లు పాల్గొన్నాయి. వాలీబాల్ బాలికల విభాగంలో సహస్ర కళాశాల, కరీంనగర్ ప్రథమ, చింతకుంట ద్వితీయ, బాలుర విభాగంలో రుక్మాపూర్ ప్రథమ, గంగాధర ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. రిటైర్డ్ ప్రిన్సిపాల్ సుధాకర్, ఎస్జీఎఫ్ కార్యదర్శి నాగేశ్వర్‌రావు బహుమతులు అందజేశారు. పీడీలు వీరేశం, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జూడో జట్లు ఇవే..

కరీంనగర్‌స్పోర్ట్స్: జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని సాయిమానేరు పాఠశాలలో నిర్వహించిన కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల జూడో జట్లు ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు జిల్లా జూడో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కడారు అనంతరెడ్డి, గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. క్రీడాకారులు ఈనెల 30లోపు తమ ఒరిజినల్ ఆధార్ కార్డులను జూడో కోచ్ రవిమాత్రేకు అందజేయాలని తెలిపారు.

బాలికల జట్టు : హస్విక(20కేజీ), వైష్ణవి(30కేజీ), పి.నవ్య(30కేజీ), ఎ.లక్ష్మిప్రసన్న(35కేజీ), బి.నవ్య(40కేజీ), ఎం.రమ్య(44కేజీ), ఎ.అక్షయ(40కేజీ), వి.కవిత(44కేజీ), ఆర్.శ్రావణి(44కేజీ), జె.రేఖ(44కేజీ), బి.రాజేశ్వరి(48కేజీ), పి.రమ్య(48కేజీ).

కోచ్, మేనేజర్: ఎల్.వి.రమణ, ఎం.శ్రీధర్‌కుమార్

బాలుర జట్టు : వి.రాహుల్(25కేజీ), పి.శివకుమార్(35కేజీ), టి.శివకుమార్(35కేజీ), వై.భానుచంద్ర(40కేజీ), ఎ.ఆదికేశవ(45కేజీ), బి.జైరాజ్(48కేజీ), టి.అరుణ్(50కేజీ), సీహెచ్ దినేష్(55కేజీ), హర్షవర్ధన్(55కేజీ), కె.శేఖర్‌రెడ్డి(50కేజీ), కె.కళ్యాణ్(55కేజీ), ఎ.వినోద్(55కేజీ)

కోచ్, మేనేజర్: రవిమాత్రే, జి.సుధాకర్

సీఐడీ విచారణ




కరీంనగర్‌క్రైం: రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల ఘటనపై సీఐడీ విచారణ చేపట్టింది. బాధితులు డీజీపీ అనురాగ్‌శర్మకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐజీ షికాగోయల్ కరీంనగర్‌లోని సీఐడీ కార్యాలయంలో బాధిత కుటుంబాల నుంచి వాంగ్మూలం సేకరించారు. రాజన్నసిరిసిల్ల జిల్లా తంగెళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలను సీఐడీ ఐజీ షికాగోయల్ విచారణ జరిపారు. కరీంనగర్‌లోని సీఐడీ కార్యాలయంలో బాధిత జూలై 2న జిల్లెల్ల క్రాసింగ్ వద్ద జరిగిన ఘటన.. పోలీసులు బాధితులను ఎప్పుడు తీసుకెళ్లారు.. తదితర అంశాలపై ఆరు కుటుంబాలకు చెందిన వారి నుంచి పూర్తి వివరాలు సేకరించారు. దాదాపు ఐదు గంటల పాటు బాధిత కుటంబాల వాంగ్మూలాన్ని సేకరించిన షికాగోయల్ విచారణలో భాగంగా కరీంనగర్‌కు వచ్చామని.. బాధితుల నుంచి వివరాలు సేకరించామని మీడియాకు చెప్పారు. అయితే.. అధికారికంగా మాత్రం ఆమె మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. బాధిత కుటుంబానికి చెందిన దేవయ్య మాట్లాడుతూ పోలీసులు పెట్టిన చిత్రహింసలతో తమ పిల్లలు జీవనం సాగించడమే కష్టంగా ఉందని అన్నారు.

30న సర్టిఫికెట్ల పరిశీలన

శాతవాహనయూనివర్సిటీ: కాకతీయ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలో 2017–18 విద్యాసంవత్సరానికి పీజీ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఈనెల 30న సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ ఉంటుందని, వెబ్ ఆప్షన్లు ఈనెల 30 నుంచి సెప్టెంబర్ 3 వరకు అవకాశం ఉన్నట్లు కేయూ అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రవీందర్, జాయింట్ డైరెక్టర్లు వై.వెంకయ్య, టి.రాజకొమురయ్య తెలిపారు. మొదటి దశ అడ్మిషన్ల ప్రక్రియలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియకు హాజరు కానివారు ఇప్పుడు హాజరు కావాలని సూచించారు. మొదటి దశలో సీటు పొందిన విద్యార్థులు 30 నుంచి వచ్చేనెల 3 వరకు కళాశాల మార్చుకోవాలని తెలిపారు. మొదటి దశలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరైనవారు ఇప్పుడు హాజరవ్వాల్సిన అవసరం లేదని, నేరుగా ఆప్షన్లు పెట్టుకోవచ్చన్నారు. వెబ్ ఆప్షన్లు ముగిసిన తర్వాత వారికి సీట్ల కేటాయింపు అవకాశం ఉంటుందని వెల్లడించారు. మార్చుకున్న విద్యార్థులకు ఎస్ఎంఎస్ ద్వారా లేదా కేయూ పీజీసెట్ 2017 వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. కళాశాలలు మార్చుకున్న విద్యార్థులు స్లైడింగ్ ఫీజు రూ.200 చెల్లించాల్సి ఉంటుందన్నారు. సీటు పొందిన విద్యార్థులు కళాశాలల్లో ఫీజు చెల్లించి తరగతులకు హాజరు కావాలని సూచించారు.





ఇదీ చేనేత లెక్క

రాష్ట్రంలో మగ్గాలు : 16,879

వరంగల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు :

రాష్ట్రంలో చేనేత మగ్గాల లెక్క తేలింది. చేనేత కార్మికులకు చేయుత ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇటీవల రెవెన్యూ శాఖ, చేనేత జౌళి శాఖ మండలాల వారీగా సర్వే నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 16,879 మగ్గాలున్నట్లు గుర్తించింది.

ఏడు జిల్లాల్లో మగ్గాలే లేవు

రాష్ట్రంలో 24 జిల్లాల్లోనే చేనేత మగ్గాలు ఉన్నాయి. ఏడు జిల్లాల్లో మగ్గాలు లేవు. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, నిర్మల్, వికారాబాద్, మేడ్చల్, ఆదిలాబాద్ జిల్లాల్లో మగ్గాలు లేవని గుర్తించారు.

అక్రమాలకు చెక్..

గతంలో చేనేత కార్మికులుగా పనిచేయని వారు సైతం ప్రభుత్వం అందించే పథకాల్లో భాగస్వాములై లబ్ధి పొందారు. ఇక అలాంటి వారికి చెక్ పెట్టి అసలైన చేనేత కార్మికుడికే లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో మగ్గాలకు బార్ కోడింగ్, జియో ట్యాగ్ చేశారు. ఇక చేనేతతో ఇళ్లు గడవక వలస వెళ్లిన వారు ప్రభుత్వ సర్వే పరిధిలోకి రాలేదు. ఇన్నాళ్లూ ఇదే వృత్తిలో ఉండి కష్టనష్టాలు పడ్డామని తమకూ న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

మగ్గాలకు జియోట్యాగింగ్, బార్‌కోడ్



వర్కింగ్ మగ్గాలకు ప్రభుత్వం జియో ట్యాగింగ్ ఇస్తోంది. ఒక్కో మగ్గానికి బార్ కోడ్‌ను ఏర్పాటు చేసి నకిలీలకు చెక్ పెడుతున్నారు. ఇప్పటికే మగ్గాలకు జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. కార్వే సంస్థ ద్వారా మగ్గం నేస్తున్న కార్మికుడి ఫొటోతో సహా జియో ట్యాగ్ చేశారు. జిల్లా పేరు, మండలం, గ్రామం.. తదితర వివరాలను నమోదు చేశారు.

వీరి పరిస్థితేంటి?

చేనేత వస్త్రం తయారు కావాలంటే ఒక్క నేస్తేనే సరిపోదు. నూలు దారాన్ని తొలుత డైయింగ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత కండెలకు నూలును చుట్టాల్సి ఉంటుంది. ఇలా రెండు రకాలుగా చేసిన తర్వాతే మగ్గం దగ్గరికి నూలు దారం చేరుతుంది. ఇక డిజైన్ వర్క్ చేసే కార్మికులనూ ప్రభుత్వం విస్మరించింది. చేనేత వృత్తిలోనే గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న తమ పరిస్థితేంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నత్తనడకన చైల్డ్ ఇన్ఫో- ఆధార్ అనుసంధానం

మూడో గడువూ సరిపోదు!

కొలను దివాకర్‌రెడ్డి / ఈరగాని భిక్షం :

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేసే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క జిల్లాలో కూడా 100 శాతం ఆధార్ అనుసంధానం కాలేదు. ఇప్పటికే రెండుమార్లు గడువిచ్చి పొడిగించిన ప్రభుత్వం తాజాగా ఈ నెల 31వ తేదీలోపు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆధార్ నమోదు ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలంటూ డీఈఓలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ తేదీ వరకు కూడా ఆధార్ నమోదు పూర్తిచేయని పాఠశాలలకు, సంబంధిత ప్రధానోపాధ్యాయులకు నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

యూడైస్ లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 41,337 పాఠశాలల్లో చదువుతున్న 58,66,786 మంది విద్యార్థుల్లో.. ఇప్పటివరకు 45,41,674 మంది విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేశారు.



మొత్తంగా 77.4 శాతం విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే ఇప్పటి వరకు చైల్డ్ ఇన్ఫోకు అనుసంధానం చేశారు. ఈనెల 31వ తేదీలోగా మిగిలిన 22.6 శాతం అనుసంధానం చేయాల్సి ఉంది.

విద్యార్థుల ఆధార్ అనుసంధానంలో చివరి స్థానాల్లో ఉన్న జిల్లాలు..

	జిల్లా	విద్యార్థులు	సీడింగ్	శాతం
01.	మేడ్చల్	5,21,702	3,61,748	69.3
02.	భూపాలపల్లి	90,082	62,752	69.7
03.	నాగర్‌కర్నూల్	1,29,629	92,499	71.4
04.	రంగారెడ్డి	5,44,263	3,97,567	73.0
05.	మహబూబాబాద్	1,08,524	79,739	73.5
06.	జోగులాంబ	1,03,074	76,505	74.2
07.	వరంగల్ అర్బన్	1,72,375	1,29,422	75.1
08.	భద్రాద్రి	1,57,159	1,19,302	75.9
09.	హైదరాబాద్	8,22,508	6,27,626	76.3
10.	వికారాబాద్	1,54,577	1,18,280	76.5

77.4%

తెలంగాణలోని అన్ని జిల్లాల్లో చైల్డ్ ఇన్ఫోతో విద్యార్థుల వివరాల అనుసంధానం అయిన శాతం..

86.4% నిర్మల్ జిల్లా తొలిస్థానం

69.3% మేడ్చల్ జిల్లా చివరి స్థానం

ఈ ఏడాది ప్రారంభంలో విద్యాశాఖ ఆధార్ సీడింగ్‌ను పూర్తి చేయాలని ఆగస్టు 10వ తేదీ వరకు గడువిచ్చింది. ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో 20వ తేదీ వరకు పొడిగించారు. అయినా 100 శాతం ఆధార్ అనుసంధానం కాకపోవడంతో చివరి అవకాశంగా ఈ నెల 31వ తేదీ వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుసంధానం చేయాలని ఆదేశాలిచ్చారు.

రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు కలిపి యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) కోడ్ కలిగిన పాఠశాలలు 41,337 ఉన్నాయి.

ఈ సీడింగ్‌తో విద్యార్థుల కచ్చితమైన సంఖ్య తెలియనుంది.

అవినీతి అంతానికే..

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో అక్రమాలను నిరోధించేందుకు, పూర్తి పారదర్శకత పాటించేందుకే ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర సమాచారం నమోదుకు చర్యలు చేపట్టింది. నమోదులో జాప్యంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.







అలుపెరగని



పరుగు పెడితే పతకమే..

- జాతీయక్రీడల్లో రాణిస్తున్న ఎండపల్లి చిన్నారులు

వెల్గటూరు(ధర్మపురి): పరుగే ప్రాణంగా ట్రాక్‌పై దిగితేనే వింటి నుంచి విడిచిన బాణంలా గమ్యాన్ని చేరుతూ పథకాల పంట పండిస్తున్నారు వెలగటూర్ మండలం ఎండపల్లి చిన్నారులు. అలాగని వారంతా ఎక్కడో పట్నంలో ఉండి చేయితిరిగిన గురువుల మధ్యన శిక్షణ పొందలేదు. స్థానిక హైస్కూల్లో చదువుతూ జాతీయక్రీడాకారుడైన బైకని కొమురయ్య ఆధ్వర్యంలో గ్రామ శివారులో ఉన్న బైపాస్‌రోడ్డునే ట్రాక్ కాగా మార్చుకున్నారు. చిన్నపాటి స్కూల్ గ్రౌండే శిక్షణ కేంద్రంగా శిక్షణ పొంది జాతీయస్థాయిలో రాణిస్తూ పరుగుల వీరులుగా గుర్తింపు సాధిస్తున్నారు.

క్రీడా గ్రామంగా ఎండపల్లి

జాతీయస్థాయిలో ఎండపల్లి క్రీడాగ్రామంగా గుర్తింపు సాధించింది. ఎండపల్లి హైస్కూల్‌కు చెందిన విద్యార్థుల వాలీబాల్ ప్రతిభ మూడు దశాబ్దాలుగా జిల్లా వాసులకు సుపరిచితమే. ఇటీవల జాతీయ క్రీడాకారుడు బైకని కొమురయ్య ప్రోత్సాహంతో గ్రామం నుంచి మెరికల్లాంటి పరుగల చిరుతలు వెలుగులోకి వచ్చారు. వారు క్రాస్‌కంట్రీ, రేస్‌వాకింగ్ రిలే అథ్లెటిక్స్‌రన్నింగ్‌లో ఏస్థాయి పోటీలయినా సరే పథకాలు సాధించటమే వారి లక్ష్యం.

జాతీయస్థాయికి ఎదగాలి..



పరుగు పందెంలో ఆసక్తి ఉన్న విద్యార్థులను గుర్తించి నిత్యం శిక్షణ ఇస్తున్నా. నేను ధర్మారం మోడల్‌స్కూల్లో పీఈటీగా పని చేస్తున్నాను. ఎండపల్లి క్రీడాకారులను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుటమే నా లక్ష్యం.

– బైకని కొమురయ్య, జాతీయ క్రీడాకారుడు, కోచ్



ట్రాక్‌పై ఎక్కితే పతకం సాధించుడే

ఇంటర్ చదువుతున్న శ్రీకాంత ట్రాక్‌పై ఎక్కితే పతకం ఖాయం. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ఇతనికి పరుగు పందెంపై ఉన్న శ్రద్ధ పట్టుదల సాయ్ సెలక్షన్స్ వరకు తీసుకెళ్లాయి. ఇటీవల తెలంగాణ స్థాయిలో జరిగిన సెలక్షన్‌లో మెదక్‌లోని సాయ్‌కి ఎంపికయ్యాడు.

జాతీయస్థాయిలో రాణిస్తున్న శివాని



ఎండపల్లి హైస్కూల్లో 7వ తరగతి చదువుతోంది. ఒక్కసారైనా జాతీయ క్రీడల్లో పతకం సాధించాలని లక్ష్యంతో జాతీయ క్రీడల్లో రాణిస్తోంది. ఇప్పటికే వడోదర, వైజాగ్‌లో జరిగిన 300 మీటర్స్ పరగు పందెంలో జాతీయ అథ్లెటిక్స్‌లో పాల్గొంది. 8 స్టేట్ మీట్లలో ఒక గోల్డ్ ఒక సిల్వర్ మెడల్ సాధించింది.

నడకలో ఇతడికి లేదు సాటి



నడక పోటీల్లో చీకటి నవీన్ కుమార్ పతకాల పంటను పండిస్తున్నాడు. ట్రాక్ పై రేస్‌వాకింగ్ మొదలయిందంటే ఎవరికీ ఛాన్స్ ఇవ్వకుండా గమ్యానికి దూసుకెళ్తాడు. ఇతని ప్రతిభను గుర్తించి గత ఏడాది ఖమ్మం జిల్లాని సాయ్ కి ఎంపిక చేశారు.జాతీయ క్రీడల్లో బంగారు పథకం సాధించాలని లక్ష్యంతో దూసుకెళ్తున్నాడు.

చిన్నబోయిన వైకల్యం..

- జాతీయ, అంతర్జాతీయక్రీడా పోటీల్లో ఫారూఖ్ అహ్మద్ సత్తా
- 60కి పైగా పతకాలు

కరీంనగర్‌స్పోర్ట్స్: పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు.. శోధించి సాధించాలనే ధీమాతో ఉన్నప్పుడే విజయం మీ ముగింట వాలిపోతుందంటారు.. అంతేనా అనుకుంటే సంకల్పం ముందు వైకల్యం బలాదూర్ అని నిరూపించాడు కరీంనగర్‌కు చెందిన దివ్యాంగ క్రీడకారుడు ఫారూఖ్ అహ్మద్. 2002 నుంచి తన క్రీడా పయనంలో ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాష్ట్రానికి, దేశానికి ప్రాతినిధ్యం వహించి 60 కిపైగా పతకాలు సాధించాడు ఈ ఆటోవాలా. కరీంనగర్ కార్ఖానగడ్డకు చెందిన ఫారూఖ్ అహ్మద్‌కు మూడేళ్ల వయసులోనే పోలియో సోకింది. అప్పటి నుంచి వీలుచైర్‌కే పరిమితమయ్యాడు. ఏదైనా సాధించాలనే తపన తన వయసు పెరిగిన కొద్దీ ఆశయం మరింత ధృడంగా చేసుకున్నాడు. చిన్నతనంలోనే గల్లీలో ఆటలు ఆడుతూ ఆటలపై ఆసక్తి పెంచుకున్నాడు. తొలుత బ్యాడ్మింటన్, ఫెన్సింగ్‌లో రాణించి ఆపై పారా ఒలింపిక్ లాంటి మెగా పోటీల్లో పాల్గొని తదుపరి వీల్‌చైర్ అంతర్జాతీయ క్రికెట్‌లో



సాధించిన పతకాలు, కప్పులు

రాణిస్తున్నాడు. ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన అంతర్జాతీయ వీల్‌చైర్ క్రికెట్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించి ఫైనల్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసి మూడు వికెట్లు తీశాడు.

జాగ్రఫీ చానల్‌తో...

తొలుత పారా ఒలింపిక్‌లో బ్యాడ్మింటన్, ఫెన్సింగ్ క్రీడల్లో పాల్గొని ఎన్నో బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించాడు. ఓరోజు ఇంట్లో నేషనల్ జాగ్రఫీ చానల్ చూస్తుండగా అందులో వీల్‌చైర్‌తో క్రికెట్ పోటీలు ఆడుతున్న దృశ్యాన్ని చూసిన ఫారూఖ్ తను కూడా క్రికెట్ ఆడాలనే ఆశయాన్ని పెట్టుకున్నాడు. స్నేహితుల సహాయంతో క్రికెట్ ప్రాక్టీస్ చేశాడు. నేడు విజయం సాధించాడు.

ప్రోత్సహించండి

2002 నుంచి నా క్రీడా ప్రస్థానం మొదలైంది. ప్రతీసారి పాల్గొన్న పోటీల్లో ఎన్నో ఆర్థిక పరమైన ఇబ్బందులు. ఇన్ని పతకాలు సాధించినా కనీసం ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకం అందకపోవడం నిరుత్సాహ పరుస్తుంది. పక్కదేశాలు వికలాంగులు ఆటల్లో రాణిస్తే ఆర్థికంగా, ఉద్యోగ పరంగా ఆవకాశాలు కల్పిస్తున్నాయి. ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తే మరిన్ని పతకాలు తీసుకొస్తా.

–ఫారూఖ్ అహ్మద్

ఆటో నడుపుతూ... అప్పు చేస్తూ...

జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనాలంటేనే ఆర్థికభారం. వికలాంగుల క్రీడల్లో పాల్గొనాలంటే మరొకరిసాయం ఉండాల్సిందే. అలాంటిది దేశ క్రీడ పతకాన్ని రెపరెపలాడించాలనే ధ్యేయాన్ని పెట్టుకున్న ఫారూఖ్ అహ్మద్ 15 ఏళ్లుగా ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ ఒక్కో మెట్టు ఎక్కాడు. జాతీయ, అంతర్జాతీయ పోటీలకు ఎంపికైనప్పుడల్లా ఎంత సంబురపడ్డాడో అంతే భయపడేవాడు. పోటీల్లో పాల్గొనాలంటే ఆర్థికంగా ఉండాలి. ఖర్చుల కోసం ఆటో నడుపుతూ అప్పులు చేస్తూ పోటీల్లో పాల్గొని దేశానికి పతకాలు తెచ్చిపెట్టాడు. ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి ప్రోత్సాహకం అదించకపోవడం గమనార్హం.

రుద్రంగి నుంచి ఢిల్లీ వరకు..

- సామాన్య కుటుంబంలో పుట్టి జాతీయ క్రీడాకారుడిగా ఎదిగిన బాబు

రుద్రంగి(చందుర్తి): రుద్రంగి మండల కేంద్రానికి చెందిన సింగారపు నర్సవ్వ–పోశయ్య దంపతుల రెండో సంతానంలో బాబు. వైకల్యంతోనే జన్మించాడు. పోలియో కారణంగా అతని కుడికాలు పూర్తిగా చచ్చుబడింది. తల్లిదండ్రులు కూలీపని చేస్తూ బాబును స్థానిక సర్కార్ బడిలోనే పదో తరగతి వరకు చదివించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురుకావడంతో చదువుకు స్వస్తి చెప్పాడు. కానీ వాలీబాల్ తోపాటు బ్యాడ్మింటన్‌లో రాణించాలనే లక్ష్యాన్ని వదులుకోలేదు. తోటి క్రీడాకారులు ఆడే విధానాన్ని చూసే ఆటల్లో నైపుణ్యం పెంచుకున్నాడు. రాష్ట్రంలో జరిగే పోటల్లో పాల్గొని సత్తా చాటుతున్నాడు.

2013 ప్రారంభమై జాతీయ పోటీల ప్రస్థానం

- గల్లీ ఆటగాడు అనుకున్న బాబు ఢిల్లీ ఆటగానికి ముందు వరుసలో నిలిచాడు. 2013లో జాతీయస్థాయికి ఎదిగాడు. 2013, సెప్టెంబర్ 13, 14లో చెన్నయ్‌లో జరిగినా జాతీయస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీల్లో కాంస్య పతకం సాధించా4డు.
- ఇదే సంవత్సరం అక్టోబర్ 21, 22లో బీహార్‌లోని

ప్రో

తల్లి

- క్రీడల్లో సత్తా చాటుతున్న జిల్లా వాసులు
- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ
- నేడు 'జాతీయ క్రీడా దినోత్సవం'

సాక్షి
మంగళవారం | ఆగస్టు | 29 | 2017
8&9



క్రికెట్ అనగానే సచిన్, ధోనీ గుర్తుకొస్తారు. టెన్నీస్‌లో సోనియా మిర్జా, బాడ్మింటన్‌లో సైనా నెహ్వాల్, పీవీ.సింధు, చదరంగంలో విశ్వనాథ్ ఆనంద్ వీరంతా ఆటలతోనే గుర్తింపు పొందారు. ఆయా ఆటల్లో వారి ప్రావీణ్యం ప్రదర్శిస్తున్నారు. ఎందరో జాతీయ అంతర్జాతీయ క్రీడాకారుల స్ఫూర్తితో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన పలువురు జాతీయ అంతర్జాతీయ క్రీడావేదికలపై ప్రతిభ కనబరుస్తున్నారు. జిల్లా కీర్తిని చాటుతున్నారు. పేదరికాన్ని, వైకల్యాన్ని జయించి క్రీడా విజేతలుగా నిలిచారు. నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కొంతమంది విజయగాథ..

కబడ్డీ కేరాఫ్ నూకలమర్రి

- 33 ఏండ్లుగా జిల్లా స్థాయి పోటీల నిర్వహణ
- జాతీయస్థాయిలో గుర్తింపు

కబడ్డీ ప్రాక్టీస్‌లో నూకలమర్రి యువత



వేములవాడ/వేములవాడఅర్బన్: కబడ్డీ అంటేనే నూకలమర్రి అని జిల్లావాసులు చెప్పుకుంటుంటారు. వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో కబడ్డీ ఆటే వారికి ఆటవిడుపు... ఆనందం... అహ్లాదం. ఆటే వారి ధ్యాస, మైదానమే వారికి మరోలోకం. పట్టుదలే వారి ఊపిరి, ఆత్మస్థైర్యమే వారి ఆయుధం. అందుకే వారంతా జాతీయస్థాయిలో రాణించి ఘన విజయాలు సాధించుకుంటూ అందరి మన్ననలు పొందారు. గిరిగీసి బరిలోకి దిగారంటే విజయం సొంతం కావాల్సిందే. అవతలి జట్టు ఎంత పటిష్టమైన స్థితిలో ఉన్నా... నూకలమర్రి కబడ్డీ ప్లేయర్లు తొడగొట్టి సవాల్ చేస్తూ వారి ఓడించేందుకు కంకణం కట్టుకుంటారు. మారుమూల ప్రాంతం నుంచి 20 మందికి పైగా జాతీయస్థాయి పోటీల్లో ఆడిన ఘనత వీరే దక్కించుకున్నారు.

కబడ్డీ ప్లేయర్లకు పుట్టినిల్లు

నూకలమర్రి అంటే ఒకనాటి కల్లోల పల్లె. 1980 దశకంలో చైతన్య బీజాలు పడ్డాయి. ఈ ప్రాంతంలో పని చేసిన విప్లవ పార్టీలు తమ కార్యకలాపాలను విస్తరించే దిశలో యువజన సంఘాలను ప్రోత్సహించాయి. ఈ క్రమంలోనే అప్పటి యువతరం అంతా యువజన సంఘాలు ఏర్పాటు చేసుకున్నారు. 1982లో చైతన్య యూత్‌క్లబ్ వెలిసింది. వీరి ప్రస్తానం స్పోర్ట్స్ క్లబ్‌లుగా పరిణతిచెందాయి. చదువులు కొనసాగిస్తూనే.. ఖాళీ సమయాల్లో కూలీ పనులు చేసుకుంటూ పైసాపైసా కూడబెట్టుకుని యువజన సంఘాలను బలోపేతం చేసుకున్నారు. క్రీడాకారులను ప్రోత్సహించారు. గ్రామీణ క్రీడలు అంతరించిపోతున్న క్రమంలో కబడ్డీ జట్టు కట్టారు. క్రమక్రమంగా ఎదిగి ఈ గ్రామంలో ఇప్పటికే రెండు వందలకు పైగా క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో కబడీ ఆడారు. ఇలా వీరి ప్రస్తానం మండల స్థాయి నుంచి మొదలుకుని జాతీయ స్థాయి వరకు కొనసాగుతూనే ఉంది. 1984 నుంచి ఏటా జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు.

ఒకే కుటంబంలోంచి ....

నూకలమర్రి గ్రామంలోని అనేక కుటుంబాల్లో ముగ్గురు, నల్గురు కబడ్డీ క్రీడాకారులుగా ఎదుగుతూ వచ్చారు. గ్రామానికి చెందిన రోమాల అంజయ్య, అతని కుమారుడు అంజనీకుమార్, కూతురు రోమాల మానసలు ఆడారు. గుగులోతు తిరుపతి, గుగులోతు సునీత అక్కాతమ్ముడు కబడ్డీ ఆడుతున్నారు. బొడ్డు రాములు, బొడ్డు నారాయణ సోదరులు జిల్లా స్థాయిలో రాణించారు. సీహెచ్.నర్సింగారావు, సంపత్‌రావు సోదరులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు. గోలి మోహన్, తిరుపతి, సుమన్ ముగ్గురు సోదరులు కబడ్డీ మేటి ఆడగాల్లుగా నిలుస్తున్నారు. సామల్ల రజిత ఆమె సోదురుడు రజనీకుమార్‌లు కబడ్డీ రాణిస్తున్నారు. దొంతుల అంజనీకుమార్ ఆయన కుమారుడు దొంతుల అచ్యుత్, ఆయన సోదరుడు దొంతుల రాజులు కబడ్డీ ఆటలో కొనసాగుతున్నారు. గుగులోతు తిరుపతి, గుగులోతు గణేశ్ సోదరులు. కొమ్ము దేవయ్య, కొమ్ము రణధీర్ సోదరులు. గంగుల అనూష సోదరుడు మహేశ్ కబడ్డీ క్రీడాకారులే.



కప్ప సాధించన జాతీయ జట్టులో బాబు

బుద్ధగయాలో జరిగిన ఇంటర్నేషనల్ వాలీబాల్ టోర్నమెంటులో రజత పతకం గెలిచాడు.
2014లో జరిగిన జాతీయ వాలీబాల్ టోర్నమెంటులో బంగారు పతకం సాధించాడు.
2015 డిసెంబర్‌లో కోయంబత్తూరు జాతీయస్థాయి సిట్టింగ్ వాలీబాల్ పోటీల్లో తెలంగాణ జట్టుకు సారథిగా వ్యవహరించాడు.
2016, జనవరిలో శ్రీలంక రాజధాని కొంలబోలో జరిగిన అంతర్జాతీయ వాలీబాల్ పోటీల్లో జాతీయ క్రీడాకారుడిగా ఆడాడు. ఇప్పటి వరకు పలు టోర్నమెంటుల్లో పాల్గొని అనేక పథకాలు సాధించాడు.

త్సాహం కరువైనా..

దండ్రుల రొక్కాడితేగానీ డొక్క నిండదని తెలుసు. కుటుంబ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కరువైనా అనుకున్న లక్ష్యానికి పేదరికం అడ్డుకాకూడదని అనుకున్నాడు. తాను కుటుంబానికి చేదోడువాదోడుగా నిలిచి తన సొంత ఖర్చులకు కొంత సంపాదించుకోవాలన్న తపన కలిగింది. ఏ పని చేయడం సాధ్యం కాదని తెలిసినా కూడా ఆటలు ఆడేందుకు వెళ్లేందుకు కావాల్సిన జేబు ఖర్చులకు గ్రామాల్లో బిల్డింగ్‌లకు పెయింట్ వేసే పనిని చేపట్టాడు. వచ్చిన డబ్బుల పోగు చేసుకుని ప్రయాణ వ్యయాలకు ఖర్చు చేసుకుంటున్నాడు. తెలంగాణ ప్రభుత్వం సాయం అందించాలని కోరుతున్నాడు.

పారా ఒలింపిక్ అధ్యక్షుడిగా ...

తెలంగాణ వాలీబాల్ పారా ఒలింపిక్ అసోషియేషన్‌లో జాయింట్ సెక్రటరీతోపాటు కెప్టెన్‌గా సింగారపు బాబు బాధ్యతలు వహిస్తున్నాడు. అంతేకాకుండా తెలంగాణ పారా ఒలింపిక్ అసోషియేషన్ జాయింట్ సెక్రటరీగా పదవిలో ఉన్నాడు. పదవులు ఉన్నా , ప్రాతినిధ్యం వహిస్తున్నా ప్రోత్సాహం లేకపోతే అన్నీ వట్టివే అని బాబు తెలిపాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందించి క్రీడాకారులకు బాసటగా నిలువాలని కోరుతున్నాడు.

ఆరు నెలల్లో జాతీయస్థాయికి

- స్కేటింగ్‌లో సత్తా చాటుతున్న హన్న ఎవ్లీస్



స్కేటింగ్ ప్రాక్టిస్ చేస్తున్న హన్న ఎవ్లిన్ మోతుపల్లి

కరీంనగర్ స్పోర్ట్స్: స్కేటింగ్ అనగానే అందిరికీ ఇదో క్రీడ అని మాత్రమే తెలుసు. టీవీల్లో చూసిన వారు సైతం కొంత మంది ఉన్నప్పటికీ స్వయంగా చూసినవారు చాలా తక్కువ. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలోని రోలార్ స్కేటింగ్ రింక్‌పై ఇటీవల పలువురు క్రీడాకారులు ప్రాక్టీస్ చేస్తు సందడి చేస్తున్నారు. అందరిలా స్కేటింగ్ ప్రాక్టీస్ చూసిన హన్న ఎవ్లిన్ మోతుపల్లి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో శిక్షణ తీసుకుని ఆరు నెలల్లోనే జాతీయస్థాయికి ఎదిగింది.

హన్న ఎవ్లీన్ మోతుపల్లి నగరంలోని సెయింట్‌పాల్ స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతోంది. తల్లిదండ్రులు లీనా ప్రియదర్శిని, రాజ్‌కుమార్ ప్రోత్సహించడంతో పాటు కోచ్ మెలకువలతో కేవలం 6 నెలల వ్యవధిలోనే ఐస్ స్కేటింగ్‌లో జాతీయస్థాయికి ఎంపికైంది. ఢిల్లీలోని గుర్గావ్‌లో ఈనెల 12 నుంచి 15 వరకు జరుగిన జాతీయ ఐస్ స్కేటింగ్ పోటీల్లో పాల్గొని సత్తా చాటి జిల్లా పేరును నిలిపింది.

అన్నిటా..

హన్న ఎవ్లీన్ మోతుపల్లిస్కేటింగ్ లోనే కాదు అటు చదువులోను, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్విజ్, వ్యాసరచన, తదితర వాటిలో సైతం రాణిస్తూ అన్ని రంగాలకు స్కూల్‌లో రోల్ మోడల్‌గా నిలుస్తుంది. స్కేటింగ్‌కు రాక ముందు స్విమ్మింగ్ చేరిన హన్న ఈత పోటీల్లోనూ పాల్గొంది.

గోడు వినండి.. గోస తీర్చండి

- ప్రజావాణికి వినతుల వెల్లువ
- సమస్యల పరిష్కారానికి కృషి.. ఇన్‌చార్జి కలెక్టర్



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

పెద్దపల్లిఅర్బన్: చాలాకాలంగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ముందు గోడు వెళ్లబోసుకున్నారు. భూ సమస్యలతో, పింఛన్ రాలేదని, ఉపాధి చూపించాలని, వైద్యసాయం కోసం ఇలా 80 వినతులు ప్రజావాణిలో అందాయి. అన్ని సమస్యలను పరిష్కరించి న్యాయం చేస్తామని ఇన్‌చార్జి కలెక్టర్ ప్రజలకు భరోసా ఇచ్చారు. పలు ఫిర్యాదులపై తక్షణమే స్పందించిన ఆయన నేరుగా సంబంధిత అధికారులతో మాట్లాడి, చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేశారు.ఇన్‌చార్జి డీఆర్‌వో అశో క్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అకౌంట్ రద్దు చేయండి



తాతల కాలం నుంచి 19మంది నీరటి తనం చేస్తూ ఉపాధి పొందుతున్నాం. మినుగు మొగిళి అనే వ్యక్తి అక్రమంగా నీరటి తనం పట్టాదారుడిగా పేపర్లు తెచ్చుకున్నాడు. మా అందరి అనుమతి లేకుండా మినుగు రవి సాగర్ పేరున పెద్ద నీరటి తనంను రికార్డుల్లో నమోదు చేయించుకున్నాడు. యేడాదికి ఒకరి చొప్పున నీరటి తనం చేస్తున్న మమ్మల్ని మోసంచేసిన మొగిళి అకౌంట్ రద్దుచేసి న్యాయం చేయాలి. మాకు రావాల్సిన వేతనాన్ని అక్రమంగా పొందుతూ, మా పొట్టలు కొడుతున్నాడు. సార్‌కు ఫిర్యాదు చేశాం.

- మీనుగు నారాయణ, పారుపల్లి, మంథని ముత్తారం

పునరావాసం కల్పించండి



గతంలో జరిగిన నేరంతో జైలు పాలయ్యాను. ఎనిమిదేళ్ల శిక్ష అనుభవించాను. గత ప్రభుత్వం చొరవచూపి, క్షమాబిక్షతో విడుదలయ్యాను. అప్పటి నుంచి ఎలాంటి ఉపాధిలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాను. ప్రభుత్వం వ్యవసాయ భూమిని ఇప్పిస్తే సాగుచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటా. రామగుండం మండలంలో ఉన్న ప్రభుత్వభూమిని ఇప్పించి పుణ్యం కట్టుకోండి..

- వలాల అగ్గిమల్లయ్య, గోదావరిఖని

అత్త, మామలు వెళ్లగొట్టారు



నా భర్త ఆరునెలల క్రితం చనిపోయాడు. అప్పటి నుంచి నాకు కష్టాలు మొదలయ్యాయి. నా భర్త పేరునున్న నాలుగెకరాల భూమిని అత్త, మామ, ఆడపడుచులు లాక్కొని, ట్రాక్టర్ అమ్మేశారు. నన్ను ఇంట్లోనుంచి వెళ్లగొట్టారు. యేడాదిన్నర బాబుతో అనాథగా బతుకుతున్నా. కనీసం నాకు వితంతు పింఛన్ అయినా ఇప్పిస్తే నా బాబును బతికించుకుంటా. మండలంలో సార్లు పట్టించుకుంటలేరని ఇక్కడికి వచ్చా. పెద్ద మనసుతో నన్ను నా కొడుకు కాపాడండి. తిండి లేక అలమటిస్తున్నాం.

- ఏరువ కల్యాణి, లక్కేపురం, మంథని

మునుగుతున్న పంటలు



పెద్దపల్లి తాళ్లకుంట చెరువును ఆనుకొని మా పొలాలు ఉన్నాయి. మత్తడి చెరువుకు ఎత్తు పెంచడంతో నాటేసిన పొలాలు నీటిలో మునిగిపోయాయి. దీంతో మాకు నష్టం వాటిల్లింది. చెరువుకు తూములు లేక నష్టం మరింత ఎక్కువైంది. పాత మత్తడిలాగే తిరిగి మత్తడి నిర్మిస్తే మా పొలాలు నిలబడుతాయి. లేకపోతే మేం సాగుచేసుకోలేం. మునిగిన పంటలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి. వ్యవసాయం కోసం తెచ్చిన అప్పులు ఇంకా కట్టలేదు. ప్రభుత్వమే మా అప్పులు చెల్లించి ఆదుకోవాలి.

- బాధిత మహిళా రైతులు, తెనుగువాడ, పెద్దపల్లి

సింగరేణిలో కోడ్‌ఆఫ్ డిసిప్లిన్ సవరించాలి

యైటింక్లయిన్‌కాలనీ (రామగుండం): సింగరేణిలో కోఆఫ్‌డిసిప్లీన్ వెంటనే మార్చాలని ఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం సీఈఆర్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. వేజ్ బోర్డులో దశాబ్దాల కాలంగా పాతుకపోయిన జాతీయ సంఘాలు కార్మికుల ఆర్థిక ప్రయోజనాలపై మాట్లాడారే తప్ప ఏనాడు కార్మికుల హక్కుల గురించి ప్రశ్నించలేదన్నారు. 2016–17 ఆర్థిక సంవత్సరంలో సాధించిన లాభాల్లో 30శాతం వాటా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కోడ్‌ఆఫ్‌డిసిప్లేన్ మార్చేందుకు వెంటనే అన్ని యూనియన్లు చొరవ చూపాలన్నారు. సమావేశంలో నాయకులు కృష్ణ, కె.విశ్వనాథ్, రమేశ్, రాజయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కొడుకు తిండి పెట్టడం లేదు

ఎలిగేడు (పెద్దపల్లి): ఎలిగేడు మండలానికి చెందిన ములక బుచ్చమ్మ(75)అనే వృద్ధురాలు తన కొడుకు సత్యనారాయణ తిండిపెట్టడంలేదనీ వృద్ధురాలునైన నాకు అండుకుని తినడం కష్టంగా ఉందనీ తనకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయంలోని ప్రజావాణిలో తహసీల్దార్ సురేశ్‌కు బుచ్చమ్మ ఫిర్యాదు చేసింది. తిండి పెట్టమని కొడుకును అడిగితే చావమంటున్నాడు, అడుక్కు తినమంటున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. కొడుకు, కోడలుపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని బుచ్చమ్మ ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.

సీఐటీయూలో చేరిన కన్వేయర్ డ్రైవర్లు

గోదావరిఖని (రామగుండం): సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలోని ఏరియా వర్క్‌షాప్‌లో పనిచేస్తున్న కన్వేయర్ డ్రైవర్లు సోమవారం సీఐటీయూలో చేరారు. రవి, ఎస్‌కే ఆరీఫ్, ఇ.సాయిబాబు, కె.మల్లేశ్, యూ.శేఖర్, బి.రాంచందర్, ఎం.సతీశ్, సారయ్య, సాగర్, విద్యాసాగర్ సీఐటీయూలో చేరగా, వారికి రీజియన్ ప్రధాన కార్యదర్శి వేల్పుల కుమారస్వామి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో సుమారు 25 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, వీరికి కనీస సౌకర్యాలు, వేతనాలు అందడం లేదన్నారు. వీటి సాధనకు సీఐటీయూ అనేక పోరాటాలు చేస్తూ కార్మికుల పక్షాన నిలుస్తోందన్నారు. ఈ నెల హైదరాబాద్‌లో ఆర్‌ఎల్‌సీని ఎనిమిది గంటలు నిర్బంధించి కేంద్రం విడుదల చేసిన జీఓను సింగరేణిలో తక్షణమే అమలు చేయించాలని కోరామన్నారు. డ్రైవర్లుగా 10 నుంచి 15 గంటలు పనిచేస్తున్నా వీరికి నామమాత్రపు వేతనాలు ఇస్తున్నారని, బోనస్, పీఎఫ్, ఈఎస్‌ఐ తదితర ఎలాంటి చట్టబద్ధ హక్కులు పొందడం లేదన్నారు. వీటి సాధించేందుకు భవిష్యత్‌లో జరిగే ఉద్యమాలకు కార్మికులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రీజియన్ ఉపాధ్యక్షుడు సీహెచ్ ఓదెలు, మెండె శ్రీనివాస్, నారాయణ పాల్గొన్నారు.

జీఎంలతో డైరెక్టర్ (పా) వీడియో కాన్ఫరెన్స్

- జీఎంలకు మూడు రీజియన్ల ఎన్నికల బాధ్యతలు అప్పగింత

గోదావరిఖని (రామగుండం): సింగరేణి డైరెక్టర్ (పా, ఫైనాన్స్) జె.పవిత్రన్‌కుమార్ అన్ని ఏరియాల జీఎంలు, పర్సనల్ హెచ్‌ఓడీలతో, సీనియర్ సెక్యూరిటీ అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సంస్థను మూడు రీజియన్లుగా ఏర్పాటుచేసి రీజియన్‌కు ఒక జీఎంను ఎలక్షన్ పనులను పర్యవేక్షించి సమన్వయం చేయాల్సిందిగా సూచించారు. కొత్తగూడెం రీజియన్‌కు కేవీ.రమణమూర్తి, ఆర్జీ రీజియన్‌కు వి.విజయ్‌పాల్‌రెడ్డి, బెల్లంపల్లి రీజియన్‌కు రాఘవులును కో–ఆర్డినేటింగ్ చేయాల్సిందిగా కోరారు. ప్రతి ఏరియా గని, డిపార్ట్‌మెంట్ల వద్ద పోలింగ్ బూత్‌లను ఏర్పాటుచేసి ఎలక్షన్లు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పర్సనల్ డీజీఎం బి.హనుమంతరావు, ఐఈడీ ఏజీఎం డి.ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం



అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న గౌతం గోవర్ధన్

గోదావరిఖని: ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సీపీఐ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్ అన్నారు. సోమవారం భాస్కర్‌రావుభవన్ ఆవరణలో విద్యుత్ అమర వీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు. సీపీఐ నగర కార్యదర్శి గోషిక మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు టి.రమేశ్‌కుమార్, మడికొండ ఓదెమ్మ, మద్దెల దినేశ్, మాటేటి శంకర్, బి.కనకయ్య, మార్కపురి సూర్య, పడాల కనకరాజ్, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలి

గోదావరిఖని (రామగుండం): సింగరేణి సంస్థలో కొత్తగా ఉద్యోగంలో చేరిన 30 మంది జేఎంఈటీ అభ్యర్థులకు ఆర్జీ–1 వీటీసీలో 12 రోజులు ఇండక్షన్ ట్రెనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం ఆర్జీ–1 జీఎం వి.విజయ్‌పాల్‌రెడ్డి శిక్షణను ప్రారంభించి మాట్లాడుతూ.. నూతన జేఎంఈటీలు పట్టుదల, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలన్నారు. గనిలో రక్షణ చర్యలు పాటించి ప్రతిఒక్క ఉద్యోగి తప్పనిసరిగ్గా రక్షణ చర్యలు పాటించేలా చూడాలన్నారు. 12 రోజుల ఇండక్షన్ ట్రెనింగ్ క్లాసులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం త్యాగరాజు, జీడీకే–11వ గని ఏజెంట్ మనోహర్, పర్సనల్ డీజీఎం బి.హనుమంతరావు, పర్సనల్ మేనేజర్ మంచాల శ్రీనివాస్, ఎంవీటీసీ మేనేజర్ బండి సత్యనారాయణ, ఎంవీటీసీ సిబ్బంది ఉన్నారు.

సింగరేణిలో జేఎంఈటీలకు ఉజ్వల భవిష్యత్

యైటింక్లయిన్‌కాలనీ (రామగుండం): సింగరేణిలో కొత్తగా ఉద్యోగాలు సాధించిన జేఎంఈటీలకు ఉజ్వల భవిష్యత్ ఉందని ఆర్జీ–2 జీఎం విజయబాబు అన్నారు. సోమవారం వీటీసీలో నూతన శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంకితభావం, పట్టుదలతో ముందుకు వెళితే విజయం మీవెంటనే ఉంటుందన్నారు. కష్టపడి పనిచేసే ఉద్యోగులకు సంస్థపరంగా గుర్తింపు ఉంటుందని స్పష్టంచేశారు. 12రోజులు కొనసాగే ఈశిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రక్షణ, ఉత్పత్తి, ఉత్పాదకత తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని, రక్షణ పాటించిన తర్వాతే ఉత్పత్తిపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో వీటీసీ మేనేజర్ వినోద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ కరుణాకర్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 34మంది జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రెయినీలు పాల్గొన్నారు.

కౌన్సెలింగ్‌లో క్వార్టర్ల కేటాయింపు

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): సింగరేణి ఉద్యోగుల కోసం చేంజ్‌ఆఫ్ క్వార్టర్ల కౌన్సెలింగ్‌కు మంచి స్పందన లభించింది. సోమవారం సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో కార్మికులు తమకు నచ్చిన క్వార్టర్‌ను ఎంపిక చేసుకోగా అప్పటికప్పుడే కేటాయింపు ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో ఆర్జీ–2 ఎస్‌ఓటూ జీఎం రవీందర్, డీజీఎం పర్సనల్ ఎన్‌వీరావు, సివిల్ డీజీఎం రామకృష్ణ, ఎస్‌ఎస్‌ఓ జానకిరాం తదితరులు పాల్గొన్నారు.

11మంది రౌడీషీటర్ల బైండోవర్

కోల్‌సిటీ/జ్యోతినగర్: గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఏడుగురు రౌడీషీటర్లను, జ్యోతినగర్‌లోని నలుగురు రౌడీషీటర్లను ఎస్సై చంద్రకుమార్ సోమవారం బైండోవర్ చేశారు. రామగుండం తహసీల్దార్ ముందు రౌడీషీటర్లను హాజరుపరిచారు. నగరంలోని రౌడీషీటర్లు ప్రస్తుతం ఎక్కడున్నారు? వారు ఏం చేస్తున్నారు? అనే వివరాలపై పోలీసు ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నారు. పాత్రికేయుడు అరుకోళ్ల శ్రీనివాస్ దారుణ హత్యతో పోలీసులు రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘాపెట్టారు. ఇందులో భాగంగానే సోమవారం వన్‌టౌన్ ఎస్సై దేవయ్య రౌడీషీటర్ల నివాసాలకు వెళ్లి వివరాలు సేకరించారు. కొందరు రౌడీషీటర్లు పోలీసులను చూసి భయంతో పారిపోయారు.

బుగ్గల శ్రీను హత్యపై దర్యాప్తు వేగవంతం

- పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు?

గోదావరిఖనిం (రామగుండం): గోదావరిఖనిలో రౌడీషీటర్ ఆరుకోళ్ల శ్రీనివాస్ ఉరఫ్ బుగ్గల శ్రీను హత్య నేపథ్యంలో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్ ఆదేశాలతో పదిమంది బృందాలను ఏర్పాటుచేసి నిందితుల కోసం గాలిస్తున్నారు. గోదావరిఖని సీఐ జి.కృష్ణ నేతృత్వంలో ఇద్దరు ఎస్సైలు కీలక ఆధారాలు సేకరించే పనిలో పడ్డారు. బుగ్గల శ్రీను సెల్‌ఫోన్ కాల్ డాటా ఆధారంగా రెండు రోజుల క్రితం ఎవరెవరు ఫోన్‌చేశారు, వారికి ఆయనకు మధ్య ఏవైనా ఆర్థిక లావాదేవీలు లేక గొడవలున్నాయా? మంచిర్యాలలో భూమి కొనుగోలు చేసిన వ్యక్తి ఎవరెవరికి ఫోన్లు చేశాడు? అనే విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు.


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వుండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాలలాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ప్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా కైపర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వవార్' ఖగోళ రాశి దాదాపు ప్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ప్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

ఔరా!

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e


నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



వెండితెర



లై
శ్రీనివాస్
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30

అర్జున్‌రెడ్డి
సంగీత
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30)

రిజిస్ట్రేషన్‌లకు ఆన్‌లైన్ ఆటంకాలు

- ప్రత్యామ్నాయం లేని కార్యాలయం
- బీఎస్‌ఎన్‌ఎల్ ఒక్కటే దిక్కు

పెద్దపల్లి: భూముల రిజిస్ట్రేషన్లకు ఆన్‌లైన్ ఆటంకాలు ఎదురవుతున్నాయి. సర్వర్ కనెక్టివిటీ సమస్య కారణంగా సోమవారం భూముల రిజిస్ట్రేషన్లు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఇంటర్నెట్ సేవల్లో తలెత్తిన సాంకేతిక సమస్య దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. సర్వర్ మొరాయించడంతో ఒక్క రిజిస్ట్రేషన్ కాకుండానే తిరిగి వెళ్లిపోయారు. భూముల విలువ తెలుసుకునేందుకు కొందరు, నకలు పత్రాలు పొందేందుకు వచ్చిన వారు మరికొందరు అవస్థలు పడ్డారు. పెద్దపల్లిలోని బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయంలో ఏర్పడిన సాంకేతిక అవాంతరాలను తొలగించి, వాటిని సవరించే ఉద్యోగులు అందుబాటులో లేకపోవడంతో రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన రైతులు, కొనుగోలుదారులు ఇబ్బందులు పడ్డారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రతి సోమవారం మిగతా రోజులకంటే ఎక్కువ సంఖ్యలో భూముల రిజిస్ట్రేషన్లు కొనసాగుతుంటాయి. గురువారం నుంచి సెలవులు రావడంతో వినాయక చవితి పండుగను ముగించుకొని రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారు పొద్దంతా ఆన్‌లైన్ సేవల కోసం ఎదురుచూసి సాయంత్రం నిరాశతో తిరిగి వెళ్లిపోయారు. మార్కెట్‌లో పలు ప్రైవేటు కంపెనీలకు చెందిన ఆన్‌లైన్ సంస్థలు ఉన్నప్పటికీ కేవలం బీఎస్‌ఎన్‌ఎల్‌ను మాత్రమే నమ్ముకొని భూ ముల రిజిస్ట్రేషన్లు చేస్తుండడం వల్ల తరచూ బీఎస్‌ఎన్‌ఎల్‌లో ఏర్పడుతున్న అవాంతరాలతో రిజిస్ట్రేషన్లకు వస్తున్న వారు ఇబ్బంది పడుతున్నారు. మార్కెట్‌లో ఉన్న ప్రైవేటు కంపెనీలకు చెందిన నెట్‌ను ప్రత్యామ్నాయంగా సేవలను వినియోగించకోవడం ద్వారా ప్రజలకు కలిగే ఇబ్బందులను తొలగించవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఈ కోణంలో ఆలోచించి రెండోనెట్ సౌకర్యాన్ని అమర్చాల్సిన అవసరం ఉంది.



సేవలు నిలిచిపోవడంతో బోసిపోయిన రిజిస్ట్రేషన్ కార్యాలయం

ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేస్తాం

ప్రభుత్వ కార్యాలయాల్లో బీఎస్‌ఎన్‌ఎల్ నెట్ మాత్రమే వినియోగించాల్సి ఉంది. అప్పుడప్పుడు ఇబ్బందులు ఎదురైనా తమకు సంబంధం లేదు. ఒకేఒక నెట్ సౌకర్యాన్ని అమర్చాల్సిందిగా ఆదేశాలున్నాయి. ప్రైవేటు నెట్ సౌకర్యం పొందే అధికారం లేదు. నెలలో ఒకటి, రెండుసార్లు ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నది వాస్తవమే. **– దిలీప్, సబ్‌రిజిస్ట్రార్, పెద్దపల్లి**

సమస్యలు పరిష్కరించాలి

కాల్వశ్రీరాంపూర్: జానపద, ఒగ్గు కళాకారుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ జానపద కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు గోపగోని చందరమౌళి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ రామ్మోహన్‌కు, ఎంపీపీ సారయ్యగౌడ్‌కు, జెడ్పీటీసీ లంక సదయ్యకు కళాకారులు వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు విస్తృతస్థాయిలో ప్రచారం చేస్తున్న తమకు ప్రభుత్వ పింఛన్ సౌకర్యంతోపాటు ఉచిత వైద్య సదుపాయం, మండల స్థాయిలో ఐదుగుంటల ప్రభుత్వ భూమి కేటాయించి పక్కాభవనం మంజూరు చేయాలని కోరారు. సంఘం జిల్లా నాయకులు దొడ్డ మల్లయ్య, మండల శాఖ గౌరవాధ్యక్షుడు కాల్వశ్రీరాంపూర్ సర్పంచు మాదాసు సతీష్ పాల్గొన్నారు.

పందిల్లలో ఏసీపీ విచారణ

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పందిల్ల గ్రామానికి చెందిన దళిత యువతిని కాల్వశ్రీరాంపూర్‌కు చెందిన రాకేశ్ ప్రేమ పేరుతో మోసం చేసిన కేసులో ఏసీపీ సింధూ శర్మ సోమవారం విచారణ చేశారు. ఇదివరకే రాకేశ్‌కు వివాహం అయింది. యువతి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు పెళ్లి చేసుకుంటానని మోసం చేసినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. ఏసీపీ వెంట వెంట ఎస్సై షేక్‌జానీపాషా ఉన్నారు.

ప్రయివేటుకు దీటుగా విద్యాబోధన జరగాలి

ఎలిగేడు: ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా విద్యాబోధన జరగాలని 50శాతం మంది ఉపాధ్యాయులతో సోమవారం ఎమ్మార్సీలో ట్రీఆర్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థులు చదవడం, రాయడం, చతుర్విద ప్రక్రియలపై ఉపాధ్యాయులు చర్చించారు. మిగతా 50శాతం మంది ఉపాధ్యాయులకు మంగళవారం సమావేశం ఉంటుందనీ ఎంఈవో కవిత తెలిపారు.

గణపయ్యకు పూజలు



శాంతినగర్‌లో సాక్షి ఆఫీస్ ఎదుట గణనాథుని వద్ద భక్తుల పూజలు



సుల్తానాబాద్‌లో గోమాతకు భక్తుల పూజలు

సుల్తానాబాద్/కాల్వశ్రీరాంపూర్ : మండల కేంద్రంలో సోమవారం గోమాతకు మహిళలు పూజలు నిర్వహించారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గౌడ కాలనీలో గోమాతకు పూజలు చేయగా పూసాలలో ముగ్గుల పోటీ నిర్వహించారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో గణపతికి కుంకుమ పూజలు, అభిషేకాలు, అన్నదానం నిర్వహించారు.

పేదలకు టెలీమెడిసిన్ సౌకర్యం

సుల్తానాబాద్: పేదలకు టెలీమెడిసిన్ సేవలు అందుబాటులోకి రావడం శుభపరిణామమని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మోజీరావు అన్నారు. మండల కేంద్రంలో టెలిమెడిసిన్ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణవ్యాప్తంగా 18 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు సుల్తానాబాద్‌లో 19వ కేంద్రం ప్రారంభించడం సంతోషకరమన్నారు. ఆన్‌లైన్‌లో డాక్టర్ రిపోర్టుల ద్వారా మందులు రాసి ఇవ్వడంతో ఇక్కడే సదుపాయలు అందుబాటులో ఉంటాయన్నారు. మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, సర్పంచ్ అన్నయ్యగౌడ్, ఎంపీటీసీలు శ్యాం, సురేశ్, నాయకులు వేముల రాంమూర్తి, దయాకర్ ఉన్నారు.

హార్టికల్చర్ టూర్‌కు జూలపల్లి రైతులు



ఉత్పత్తులు పరిశీలిస్తున్న జూలపల్లి రైతులు

జూలపల్లి: హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన హార్టికల్చర్ టూర్‌కు జూలపల్లి రైతులు వెళ్లారు. వివిధ రకాల తోటల సాగు విధానం, సమస్యలు అక్కడ వివరించారు. జిల్లా నుంచి వంద మంది రైతులు వెళ్లగా మండలం నుంచి 10 మంది రైతులు ఉన్నారు. రైతులు మెండె మల్లేశం, గడ్డం నర్సింహరెడ్డి, లోక రాజిరెడ్డి, మల్లెత్తుల మల్లేశం, కొమ్ము సతీష్, కోమల్ల ఎల్చయ్య, గడ్డం రాంరెడ్డి, ఎండీ హసన్అలీ, లోక దామోదర్‌రెడ్డి, గడ్డం మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

Zone Guide

నేడు డివిజన్‌స్థాయి క్రీడలు



సుల్తానాబాద్: మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో మంగళవారం వాలీబాల్ డివిజన్ స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభమవుతాయని ఎస్‌జీఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రాజ్ కుమార్‌గౌడ్ అన్నారు. సుల్తానాబాద్,ఎలిగేడు, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, ఓదెల మండలాల క్రీడాకారులుహాజరు కానున్నారు.

1 నుంచి 3 వరకు జూడో పోటీలు

సుల్తానాబాద్: సుల్తానాబాద్‌లో శ్రీవాణి జూనియర్ కళాశాలలో సెప్టెంబర్ 1నుంచి 3వరకు జూడో పోటీలు నిర్వహిస్తున్నట్లు జూడో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపిరెడ్డి జనార్దన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆట స్థలాన్ని పరిశీలించారు. 17 జిల్లాల నుంచి సుమారు 4వందల మంది క్రీడాకారులు హాజరుకానున్నట్లు వివరించారు.

7న టీమాస్ ఆవిర్భావ సభ

పెద్దపల్లిటౌన్: గోదావరిఖనిలో సెప్టెంబర్ 7న జరిగే తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయాలని టీమాస్ ఫోరం జిల్లా కో–కన్వీనర్ వేల్పుల కుమారస్వామి పిలుపునిచ్చారు. సో మవారం జిల్లాకేంద్రంలోని సీఐ టీయూ కార్యాలయ ఆవరణలో కరపత్రాలు విడుదల చేశారు. నాయకులు గూళ్ల రాజు, రెడ్డిరాజుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ టీచర్లలను గుర్తించాలి



పెద్దపల్లిఅర్బన్: ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులను, అన్నిశాఖల్లో పనిచేసే ఉద్యోగులను ఎంపిక చేసి జాబితాను ఈనెల31లోగా జిల్లా కార్యాలయానికి పంపించాలని ఎంతవోలను ఆదేశించారు.

మంత్రిని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్

జూలపల్లి: మార్కెటింగ్‌శాఖ మంత్రి హరీష్‌రావును సోమవారం జూలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాటకుల అనిల్ హైదరాబాద్‌లో కలిశారు. ఈనెల31న నిర్వహించే పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి రావాలని కోరారు. మార్కెట్ కమిటీకి అధిక నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు.



హరీష్‌రావుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న పాటకుల అనిల్

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
   1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
   3) డైనమో 4) పెన్సిలిన్
2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
   1) 365 రోజులు 2) 30 రోజులు
   3) ఒక రోజు 4) 12 గంటలు
3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
   1) కింది వాతావరణం చల్లబడటం
   2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
   3) ఉపరితల వాతావరణం చల్లబడటం
   4) కింది వాతావరణం వేడెక్కడం
4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
   1) బలం 2) గాఢత
   3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం
5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
   1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
   3) శూన్యంగా ఉంటుంది
   4) స్థిరంగా ఉంటుంది
6. కంప్యూటర్లలోని సమాకలన(integrated circuit) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
   1) ఇనుము 2) మెగ్నీషియం
   3) అల్యూమినియం 4) సిలికాన్
7. 'దృశా తంతువులు' (Optical fiberes) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
   1) వక్రీభవనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) వికిరణం 4) వివర్తనం
8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
   1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
   2) విశ్వం 3) నేరం
   4) రాత ప్రతులు
9. ఘర్షణ..?
   1) గతి త్వరణాన్ని పెంచుతుంది
   2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
   3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
   4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు
10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
   1) ఎరుపు 2) నలుపు
   3) నీలం 4) తెలుపు
11. 'డయోడ్'(Diode) ఉపయోగం ఏమిటి?
   1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
   2) విద్యుద్విశ్లేషణకు (Electrolysis)
   3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
   4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి
12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?





   1) క్రిట్రాన్ 2) MOSFET
   3) ఘనస్థితి రిలే 4) సాలినాయిడ్
13. వజ్రం దేని రూపాంతరం?
   1) సిలికాన్ 2) కార్బన్
   3) హైడ్రోజన్ 4) సోడియం
14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
   1) ఇనుము 2) కార్బన్
   3) సిలికాన్ 4) సోడియం
15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
   1) అతినీలలోహిత కిరణాలు
   2) మైక్రో తరంగాలు
   3) పరారుణ వికిరణం
   4) రేడియో పౌనఃపున్య వికిరణాలు
16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
   1) పాలి ఇథిలీన్ 2) పాలి సిలికాన్
   3) పాలి వినైల్ క్లోరైడ్
   4) పాలి బ్యుటెన్
17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
   1) పొటాషియం క్లోరైడ్
   2) సెల్యులోజ్ నైట్రేట్
   3) పొటాషియం నైట్రేట్
   4) సెల్యులోజ్ అసిటేట్
18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
   1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
   2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
   3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
   4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు
19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
   1) 1 2) 2 3) 3 4) 2, 3
20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
   1) బెర్నౌలీ సిద్ధాతం
   2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
   3) పాస్కల్ సూత్రం
   4) ఆర్కిమెడిస్ సూత్రం
21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
   1) మైక్రో తరంగాలు
   2) పరారుణ తరంగాలు
   3) శబ్ద తరంగాలు
   4) అతిధ్వని తరంగాలు
22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
   1) అనునాద శబ్దం
   2) సంపోషక వ్యతికరణం
   3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
   4) శబ్ద పరావర్తనం
23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
   1) ఎరుపు 2) తెలుపు
   3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు
24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
   1) అనుదైర్ఘ్య తరంగాలు
   2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
   4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



కట్టా కవిత,
స్కూల్ అసిస్టెంట్,
కోదండాపూర్, మహబూబ్‌నగర్.



REAL NUMBERS

Euclid's Division Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \leq r \leq b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer.

We apply the division lemma with a, b= 3

Since $o \leq r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number *x*, we factorize it as

$x = p_1p_2...p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \leq p_2 \leq ... \leq p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$

1. Express each of the following number as a product of its prime factors.

   i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140.$

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these





3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)


8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c

గుర్తింపుపై గురి

రంగంలోకి రాజకీయ పార్టీలు

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి ఎన్నికలపై రాజకీయ పార్టీలు గురిపెట్టాయి. అక్టోబర్ 5న ఎన్నికల జరిపేందుకు కార్మిక మంత్రిత్వ శాఖ షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. టీఆర్ఎస్, కాంగ్రెస్, వామ పక్షాలు, టీడీపీ పార్టీల నాయకులు ఇప్పటికే సమీక్ష సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలో ఉండగా, సింగరేణి పరిశ్రమలో సైతం టీఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు సంఘంగా కొనసాగుతోంది. 2012లో సింగరేణిలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా తెలంగాణ ఉద్యమం తుది దశకు చేరు కోవటం, తెలంగాణ సెంటిమెంట్ కలిసి రావటంతో కార్మిక వర్గం ప్రాంతీయ సంఘమైన టీబీజీకేఎస్‌కు పట్టం కట్టారు. తదనంతరం 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ వాదం తోడు కావటం, ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి గనులలో పని చేస్తున్న 60 వేలకు పైగా కార్మిక కుటుంబాలు టీఆర్ఎస్ వైపే మొగ్గు చూపాయి. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలు ఉన్నాయి. వాటి పరిధిలో నాలుగు పార్లమెంట్, 11 అసెంబ్లీ స్థానాలున్నాయి. అందులో పినపాక నుంచి పాయం వెంకటేశ్వర్లు వైఎస్సార్ సీపీ నుంచి గెలిచి టీఆర్ఎస్‌లో చేరారు. దీంతో సింగరేణి గనుల ప్రాంతాల్లో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు 10 మంది ఉన్నారు. సత్తుపల్లి నుంచి మాత్రం టీడీపీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆయా పార్టీలు ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. టీఆర్ఎస్ గత ఆదివారం హైదరాబాద్‌లో సమావేశమై ఎంపీలకు ఏరియాల వారీగా బాధ్యతలు అప్పగించింది. 18న హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి బలరాం నాయక్ తదితరులు సింగరేణిలో భవిష్యత్ కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు.



రిజిస్టర్డ్ కార్మిక సంఘాలివే..

గోదావరిఖని(పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో అక్టోబర్ 5న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో రిజిస్ట్రేషన్ అయిన కార్మిక సంఘాల నుంచి 2016 నవంబర్‌లో లీగల్ డాక్యుమెంట్లు, వార్షిక నివేదికలను రీజినల్ లేబర్ కమిషనర్ స్వీకరించారు. దాని ప్రకారం 17 కార్మిక సంఘాలను రిజిస్టర్డ్ కార్మిక సంఘాలుగా ప్రస్తుత సింగరేణి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, డిప్యూటీ సీఎల్‌సీ శ్యాంసుందర్ గుర్తించారు. ఆ సంఘాలకే పోటీ చేసే అవకాశం ఉండడంతో సంఘాల నాయకులతోనే ఎన్నికలకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారు.

ఐఎన్‌టీయూసీకి మూడు అనుబంధ సంఘాలు

ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా సింగరేణిలో మూడు సంఘాలు పనిచేస్తున్నాయి. సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (రి.నం : ఇ–755), సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (రి.నం. 2064), రాష్ట్రీయ కాలరీ మజ్దూర్ సంఘ్ (రి. నం.: 491)లకు రిజిస్ట్రేషన్ నంబర్లు వేర్వేరుగా ఉండడంతో మూడు సంఘాలకు ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఉంది.

సంఘాల వివరాలు ఇలా ఉన్నాయి..

- సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ–రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–755)
- సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ–రిజిస్ట్రేషన్ నంబర్: 7)
- సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ–రిజిస్ట్రేషన్ నంబర్ : 2064)
- తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (రిజిస్ట్రేషన్ నంబర్: ఇ–1714)
- గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐఎఫ్‌టీయూ–రిజిస్ట్రేషన్ నంబర్ : బి–921)
- సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టీఎన్‌టీయూసీ–రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–468)
- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ–రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–171)
- సింగరేణి మైనర్స్ అండ్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్‌ఎంఎస్–రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–165)
- తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం (రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–1820)
- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్–రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–121)
- ప్రజా తెలంగాణ సింగరేణి కార్మిక సంఘం (రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–1852)
- సింగరేణి గని కార్మిక సంఘం (రిజిస్ట్రేషన్ నంబర్ : ఎ–885)
- సింగరేణి కాలరీస్ ఫిల్లర్స్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–1463)
- రాష్ట్రీయ కాలరీ మజ్దూర్ సంఘ్ (ఐఎన్‌టీయూసీ, రిజిస్ట్రేషన్ నంబర్ : 491)
- సింగరేణి ఐక్య గని కార్మిక సంఘం (ఏఐసీటీయూ, రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–1154)
- శ్రామికశక్తి గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం (ఏఐఎఫ్‌టీయూ–రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–1109)
- తెలంగాణ యూనియన్ ఫర్ బహుజన ఎంప్లాయిస్ ఆఫ్ సింగరేణి (రిజిస్ట్రేషన్ నంబర్ : ఇ–2913)

ఎన్నికల రీజియన్ కో ఆర్డినేటర్ల ఎంపిక

సింగరేణి(కొత్తగూడెం): అక్టోబర్ 5 సింగరేణిలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకు సింగరేణి యాజమాన్యం రీజియన్ కో ఆర్డినేటర్లను ఎంపిక చేసింది. కొత్తగూడెం రీజియన్ కో ఆర్డినేటర్‌గా కేవీ రమణమూర్తిని, రామగుండం రీజియన్ కో ఆర్డినేటర్‌గా విజయపాల్‌రెడ్డి, బెల్లంపల్లి రీజియన్ కో ఆర్డినేటర్‌గా రాఘవులును ఎంపిక చేసినట్లు డైరెక్టర్(పా, ఫైనాన్స్) జె పవిత్రన్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో సంస్థ వ్యాప్తంగా 11 ఏరియాల జీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణపై సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో కొత్తగూడెం జీఎం కేవీ రమణమూర్తి, ఎస్‌వోటూ జీఎం శాలెంరాజు, ఏజీఎం పర్సనల్ సాల్మన్, పర్సనల్ ఆఫీసర్ సలీం, ఐటీ మేనేజర్ శేషశ్రీ తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య

శ్రీరాంపూర్(మంచిర్యాల జిల్లా): సింగరేణిలో బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ పోరాడుతుందని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ–3 గని గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. గనులు ప్రైవేటీకరణ కాకుండా ఉండాలంటే గుర్తింపుసంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించాలని కార్మికులను కోరారు. తాడిచర్ల–1, 2 గనులను ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం, యాజమాన్యం, టీబీజీకేఎస్ యూనియన్‌లు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. టీబీజీకేఎస్, హెచ్ఎంఎస్ సంఘాలు గెలిస్తే తాడిచర్ల ఓసీతో పాటు, అనిశెట్టిపల్లి, పునుకుడు చెలక, పెనగడప ఓసీలను ప్రైవేటీకరించడానికి ప్రభుత్వానికి సహకరిస్తాయని విమర్శించారు. శ్రీరాంపూర్‌లోని ఆర్కే–7 గనిపై జరిగిన గేట్ మీటింగ్‌లో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య మాట్లాడుతూ వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికుల 30శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎస్సార్పీ, ఐకే బ్రాంచి కార్యదర్శి బాజీసైదా, నాయకులు వీరమల్లు, కలవేణ శ్యాం, వేణుమాధవ్, మురళీచౌదరి, సారెందర్, మల్లికార్జున్, చక్రపాణి, శ్రీను, సమ్మయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను బాధ్యతగా స్వీకరించాలి

భూపాలపల్లి ఏరియా జీఎం కొండయ్య



మొక్క నాటుతున్న అధికారులు

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): పరిసరాల పరిశుభ్రతను ప్రతిఒక్క సింగరేణియుడు బాధ్యతగా స్వీకరించాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ పి.కొండయ్య సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏరియాలోని కేటీకే లాంగ్‌వాల్ ప్రాజెక్టు, ఏరియా ఆస్పత్రి, ఏరియా స్టోర్స్‌లో సోమవారం స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు, కార్మికులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం లాంగ్‌వాల్ ప్రాజెక్టు, ఏరియా ఆస్పత్రి, స్టోర్లలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. పిచ్చిమొక్కలను తొలగించారు. మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జీఎం కొండయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు సింగరేణి సంస్థ ఈ నెల 16 నుంచి 31 వరకు స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఎస్‌ఓటు జీఎం పద్మనాభరెడ్డి, ఏజీఎం సివిల్ శివరావు, పర్సనల్ మేనేజర్ డాక్టర్ రాజేంద్రకుమార్, డాక్టర్ సుజాత, డాక్టర్ కోశేశ్వర్‌రావు, రాంకుమార్, లాంగ్‌వాల్ ప్రాజెక్టు గని మేనేజర్ రవీంద్రనాథ్ ఠాగూర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు సల్ల శ్యాంసుందర్, రెడ్డిమల్ల తిరుపతి, సిరిసనగండ్ల సాధన్, మదార్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఒప్పందం జరగకపోతే సమ్మెకు సిద్ధం

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు

సింగరేణి(కొత్తగూడెం): బొగ్గు గని కార్మికులకు ఈ నెల 31వ తేదీన 10వ వేతన ఒప్పందం జరగకపోతే సమ్మెకు సిద్ధంగా ఉండాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు పిలుపునిచ్చారు. సోమవారం కొత్తగూడెం ఏరియాలోని జీకే ఓసీ, వీకే –7షాఫ్ట్, ఆర్‌సీహెచ్‌పీల వద్ద ఏర్పాటుచేసిన గేట్‌మీటింగ్‌లలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ వైఖరితో కార్మిక సంఘాలు చర్చలను బహిష్కరించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఒక దశలో 20 శాతం వేతన పెరుగుదలకు, 4 శాతం స్పెషల్ అలవెన్స్ ఇచ్చేందుకు యాజమాన్యం సిద్ధపడిందని, కానీ కేంద్రప్రభుత్వ వైఖరివల్ల మళ్లీ ప్రతిష్టంభన నెలకొందన్నారు. వేతన చర్చల్లో యాజమాన్యం హానికరమైన, నష్టదాయకమైన షరతులు పెట్టిందని ఆరోపించారు. బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, కె రమేష్‌బాబు, కర్ర వీరస్వామి, పి నాగేశ్వరరావు, కంప రాజయ్య పాల్గొన్నారు.

కార్మికులను మోసం చేసిన టీబీజీకేఎస్

హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో గుర్తింపు యూనియన్‌గా గెలుపొందిన టీబీజీకేఎస్ కార్మికులను మోసం చేసిందని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్ విమర్శించారు. సోమవారం ఆర్జీ–2 ఏరియా జీడీకే–7ఎల్‌ఈపీ గనిలో ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కార్మికుల వారసత్వ ఉద్యోగాలపై మొదటి సంతకం ఉంటుందన్న నాయకులు ఇప్పటికీ సాధించలేకపోయారన్నారు. కార్మికుల సభ్యత్వం డబ్బుల కోసం తగాదాలు పెట్టుకుని జైలుకెళ్లిన ఘనత వారికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. గుర్తింపు సంఘం అంతర్గత కుమ్ములాటల వల్ల స్ట్రక్చరల్ సమావేశాలు జరగకగా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో కార్మికుల పక్షాన నిలబడ్డ హెచ్‌ఎంఎస్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు నాచగోని దశరథంగౌడ్, ప్రతాప్‌రావు, వీరస్వామి, పినకాసి మొగిలి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రియాజ్

నిమజ్జన ఏర్పాట్లు పూర్తిచేయండి



మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

పెద్దపల్లిఅర్బన్: జిల్లాలో వినాయక నవరాత్రి ఉత్సవాల నిమజ్జన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి సూచించారు. వినాయక చతుర్థి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాల ఏర్పాట్లపై సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మంచినీరు, విద్యుత్, పారిశుధ్యం, వైద్యం, లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పించి, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చేయాలని అన్నారు. అగ్నిమాపక సిబ్బంది నిమజ్జనం అయ్యేంత వరకు అప్రమత్తంగా ఉండాలని, ఉత్సవ మూర్తులకు కేటాయించిన సంఖ్యల ఆధారంగా, క్రమ పద్ధతిలో నిమజ్జనానికి తరలించాలని తెలిపారు. నిమజ్జన ప్రదేశంలో భారీకేడ్లను ఏర్పాటు చేసి, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. భారీ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకుగానూ పెద్దపెద్ద క్రేన్‌లను సమకూర్చాలని సూచించారు. అసాంఘిక శక్తులతో ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో పోలీస్ శాఖ పటిష్ట భద్రత పెంచాలన్నారు.

ఆరు భారీ క్రేన్‌లు..

నిమజ్జనానికి ఆరు భారీ క్రేన్‌లను వినియోగించనున్నట్లు ఇన్‌చార్జి కలెక్టర్ తెలిపారు. ఈ పెద్దపల్లికి రెండు, గోదావరిఖనికి మూడు, మంథనికి ఒకటి చొప్పున కేటాయించటం జరిగిందన్నారు. నిమజ్జన విధులను నిర్వహించే అధికారులు, ఉద్యోగులు వచ్చేనెల 2లోగా కలెక్టరేట్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఇన్‌చార్జి డీఆర్‌వో అశోక్‌కుమార్, ఆర్‌డీవో పద్మయ్య, డీసీపీ విజయేందర్‌రెడ్డి, ఏసీపీ సింధూ శర్మ, అధికారులు పాల్గొన్నారు.

పోరాటం చేస్తావా? రాజీనామా చేస్తావా?

- మెడికల్ కళాశాల కోసం ఏంచేస్తావో చెప్పు?
- ఎంపీ బాల్క సుమన్‌కు మాజీ ఎంపీ 'పొన్నం' సవాల్



గోదావరిఖని(రామగుండం): సీఎం కేసీఆర్ 2015 ఆగస్టు 5వ తేదిన కరీంనగర్‌లో జరిగిన సభలో కరీంనగర్‌తో పాటు రామగుండంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇంతవరకు వాటి ఊసేలేదు. పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని రామగుండంలో మెడికల్ కళాశాల కోసం పోరాటం చేస్తావా...? లేక అసమర్థత తను అంగీకరించి పదవికి రాజీనామా చేస్తావా ? అని పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్‌కు కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల తాను ఆమరణ నిరాహారదీక్ష చేపడితే...తనను విమర్శిస్తూ సిద్దిపేట, మహబూబ్‌నగర్‌లో మెడికల్ కళాశాలలు అవసరం లేదా అని హైదరాబాద్‌లో బాల్క సుమన్ ప్రకటించారన్నారు. వాస్తవంగా నేడు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. మెడికల్ కళాశాల కోసం పోరాటం చేస్తే బాల్కసుమన్‌కు ఘన స్వాగతం పలికి తాము కూడా ఉద్యమంలో పాల్గొంటామని ఆయన చెప్పారు. ఒకవేళ మెడికల్ కళాశాల ఏర్పాటు తమతో సాధ్యం కాదని, కేసీఆర్ పొరపాటున ప్రకటించారని ప్రజలకు క్షమాపణ చెబుతూ తన పదవికి రాజీనామా చేయాలని, అప్పుడే ప్రజలంతా హర్షిస్తారని తెలిపారు. సింగరేణి సంస్థలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడక ముందు 2014లో ఉన్న అభివృద్ధి, గడిచిన మూడేళ్లలో చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల డ్రామాలో భాగంగా వారసత్వ ఉద్యోగాలను ప్రకటించారని, కానీ లోపభూయిష్టమైన సర్క్యులర్‌తో కొందరు కోర్టుకు వెళ్లి దానిని నిలుపుదల చేశారని, ఇందుకు ప్రభుత్వ అసమర్థతే కారణమన్నారు. తెలంగాణ ఏర్పడితే తమకు న్యాయం జరుగుతుందని సింగరేణి కార్మికులు ఆశపడ్డారని, గుర్తింపు యూనియన్‌కు కేసీఆర్ కూతురు కవితనే అధ్యక్షురాలిగా ఉన్నా కార్మికులు తీరని అన్యాయానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు అన్యాయం చేసిన టీబీజీకేఎస్ యూనియన్‌కు, దాని మాతృసంస్థ టీఆర్ఎస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టాలన్నారు. దేశంలో మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా గల ప్రాంతాలన్నీ జిల్లా కేంద్రాలుగా ఉన్నాయని, కేవలం రామగుండం కార్పొరేషన్ ప్రాంతం మాత్రం జిల్లాగా ఏర్పాటు చేయలేదని, ఇందుకు పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ అసమర్థతే కారణమన్నారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బడికెల రాజలింగం, కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, గుమ్మడి కుమారస్వామి, బొంతల రాజేశ్, కొలిపాక సుజాత, పెద్దెల్లి ప్రకాశ్, తిప్పారపు శ్రీనివాస్, వంగ లక్ష్మీపతిగౌడ్, ఎం.రవికుమార్, వంగల విజయ్‌మోహన్, గట్ల రమేష్, దార కుమార్ పాల్గొన్నారు.

నేతల్లో టెన్షన్!

- చైర్మన్ లేకుండానే మల్లన్న పాలకమండలి ఖరారు

పెద్దపల్లి: జిల్లాలోని అతిపెద్ద పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జునస్వామి ఆలయ చైర్మన్ పదవి ఆశిస్తున్న వారికి టెన్షన్ పట్టుకుంది. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 14 మంది సభ్యులతో పాలకమండలిని ఖరారు చేస్తూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. సదరు ఉత్తర్వుల్లో ఆలయ కమిటీకి చైర్మన్ ఎవరనేది తేల్చకుండానే పేర్లతో కూడిన జాబితాను విడుదల చేయడంతో అధికార పార్టీ నాయకుల్లో ఆసక్తికర చర్చమొదలైంది. ఇప్పటివరకు ఆలయ కమిటీ చైర్మన్ పదవిని ఆశిస్తున్న వారిలో పోసాని శ్రీనివాస్‌యాదవ్, ఆళ్ల రాజిరెడ్డిలున్నారు. ఇక ఆలయ కమిటీ పాలకమండలి సభ్యులుగా ప్రకటించిన వారిలో ఆళ్ల రాజిరెడ్డి, గడ్డం ఉమ, పల్లె కుమార్‌గౌడ్, ఎడ్ల కేశవరెడ్డి, రాచర్ల కుమారస్వామి, గోవిందుల ఎల్లాస్వామి, బోడకుంట కుమారస్వామి, నాగవెల్లి శ్రీమన్నారాయణ, పోసాని శ్రీనివాస్, సింగని రాజమల్లు, అడ్డగుంట శంకర్‌గౌడ్, నమిలికొండ రత్నజ్యోతి, శైలజ, దేవ శ్రీనివాస్‌ల పేర్లను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దేవాదాయ శాఖ విడుదల చేసిన ఈ ఉత్తర్వుల్లో తొలి పేరు ఆళ్ల రాజిరెడ్డిని చేర్చడంతో ఇక రాజిరెడ్డికే చైర్మన్ పగ్గాలు అప్పగించ వచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

కాల్ టు 181.. కేర్ టు విమెన్

టోల్‌ఫ్రీ నంబర్ పోస్టర్ ఆవిష్కరణ



మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్

పెద్దపల్లిఅర్బన్: మహిళల రక్షణకై ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటున్నదని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించిన మహిళా హెల్ప్‌లైన్ టోల్‌ఫ్రీ 181 నంబర్ పోస్టర్‌ను సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. మహిళల రక్షణ చర్యల్లో భాగంగానే షీ టీంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గృహహింస, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులు, ఆడపిల్లల అక్రమ రవాణా వంటి వాటిపై ఉక్కుపాదాన్ని మోపేందుకోసం 181 నంబరును అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. రక్షణ, సలహా, సాంత్వన, కొరకు హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఏడాదిలో 24 గంటల పాటు అత్యవసర సహాయం కొరకు 181కు కాల్ చేయాలని సూచించారు. పెద్దపలి, జగిత్యాల జిల్లాల మహిళా అభివృద్ధి, సంక్షేమ శాఖ ఆర్గనైజర్ మూల విజయారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చిత్తశుద్ధితో టోల్‌ఫ్రీ నంబరును అందుబాటులోకి తెచ్చిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి డీఆర్‌వో అశోక్‌కుమార్, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖాధికారి పద్మావతి పాల్గొన్నారు.

హలో సాక్షి..
గోదావరిఖని : 9705348008
గోదావరిఖనిటౌన్ : 9705346610
కోల్‌సిటీ : 9010201669
యైటింక్లయిన్‌కాలనీ : 9705346608
జ్యోతినగర్ : 9494985525
రామగుండం : 9010201670
బసంత్‌నగర్ : 9705346654





రామగుండం: పట్టణం నుంచి అబాది రామగుండంకు వెళ్లే రహదారి ఈఎస్ఐ డిస్పెన్సరీ సమీపంలో రోడ్డుపక్కనున్న ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేకపోవడంతో ప్రమాదకరంగా ఉంది. కంచె ఏర్పాటుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010201669

సమస్యల తిష్ట

- ఏళ్లు గడుస్తున్న అపరిష్కృతం
- అవస్థలు పడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు



ప్రధాన రహదారి పక్కనే ఏర్పాటుచేసిన చెత్త డంపుయార్డు

పాలకుర్తి: మేడిపండు చూడు మేలిమై యుండు పొట్ట విప్పిచూడు పురుగులుండు అన్న చందంగా తయారైంది. పాలకుర్తి మండలకేంద్రం పరిస్థితి. మేజర్ గ్రామ పంచాయతీ నుంచి మండలకేంద్రంగా మారి దాదాపు 10నెలలు దాటిన కనీస సౌకర్యాలు లేకపోవడం గమనార్హం. పాలకుర్తి గ్రామ పంచాయతీ పరిధిలో బసంత్ నగర్, లక్ష్మీపూర్, పాలకుర్తి, బక్కరాజంపల్లి, మారుతీ నగర్, రాజీవ్‌నగర్‌లు ఉన్నాయి. దాదాపు 7వేల జనాభా ఉంది. జనాభాకు తగ్గట్టుగా మౌళిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది.

నిరూపయోగంగా వాటర్‌ప్లాంట్

పాలకుర్తి మండలంలో కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో నిర్మించిన రక్షిత మంచినీటి పథకం ప్రస్తుతం నిరూపయోగంగా మారింది. రక్షిత మంచినీటి వినియోగంపై గ్రామస్తుల్లో సరైన అవగాహన లేక నీటిని కొనేందుకు ప్రజల నుంచి స్పందన కరువైంది. దీంతో ప్లాంట్ నిర్వహణ భారంగా మారి నాలుగు నెలలుగా ప్లాంట్‌ను మూసివేశారు. దీంతో రక్షిత మంచినీరు అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది.

రోడ్లపైనే వారసంతలు..

పాలకుర్తిలో ప్రతి బుధవారం, బసంత్‌నగర్‌లో ప్రతి సోమవారం వారసంతం జరుగుతుంది. అయితే రెండు గ్రామాల్లో సంత నిర్వహణకు ప్రత్యేక స్థలం లేకపోవడంతో ప్రధాన రహదారికి ఇరువైపులా కూరగాయల దుకాణాలు ఏర్పాటుచేసి సంతను నిర్వహిస్తున్నారు. దీంతో రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తి ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రత్యేక స్థలం కేటాయిస్తే కూరగాయలు పండించే రైతులకు కూడా మార్కెటింగ్ దృష్ట్యా ఎంతో అనువుగా ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

చెత్త డంపింగ్ యార్డుకు స్థలం లేదు..

పాలకుర్తి, బసంత్‌నగర్ రెండు గ్రామాల్లో చెత్త డంపింగ్‌యార్డు లేకపోవడంతో వీధుల్లో చెత్త నిల్వలు పేరుకుపోయి పారిశుధ్యం లోపించి పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో వ్యాధులు ప్రభలుతాయని ఆందోళన స్థానికంగా వ్యక్తమవుతోంది. మరోవైపు డ్రెయినేజీ వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగానే ఉంది. 6,7వ వార్డులో డ్రెయినేజీ లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామజ్యోతిలో భాగంగా రెండేళ్ల క్రితం ఎంపీపీ ఆడెపు రాజేశం పాలకుర్తి గ్రామ పంచాయతీని దత్తత తీసుకున్నప్పటికీ ఎలాంటి మార్పులేదు. దీంతో ఎక్కడ వేసిన చెత్త అక్కడే అన్న చందంగా తయారైంది

వీధి దీపాలు లేక ఇక్కట్లు

పాలకుర్తి నుంచి బసంత్‌నగర్‌కు వేళ్లే ప్రధాన రహదారిపై వీధిదీపాలు లేక స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో ఈ రహదారిపై ప్రయాణించే వారు ప్రమాదాల బారిన పడుతున్నారు. రహదారికి ఇరువైపులా చెట్ల పొదలు ఉండడంతో భయపడుతున్నారు. గతంలో ఈ రహదారిపై రాత్రి వేళల్లో దొంగతనాలు సైతం జరిగినప్పటికి అధికారులు, పాలకులు మాత్రం సమస్యను పరిష్కరించకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

న్యూస్ బాక్స్

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

జ్యోతినగర్: మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ అధ్యక్షుడు వై.యాకయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలో మున్సిపల్ వర్కర్స్‌తో సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 29,30 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. హైదరాబాద్ కార్పొరేషన్‌లో వేతనాలు పెంచినట్లుగా ఈ ప్రాంతంలోని కార్మికులందరికి వర్తింపజేయాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమాన వేతనాలు అందించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ ఖాతాలను ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో కిషన్, అంజనేయులు, లక్ష్మణ్, సునిత పాల్గొన్నారు.

టీఆర్ఎస్ సమావేశం

గోదావరిఖని: సీఎం కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేని విధంగా అమలవుతున్నాయని ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ తెలిపారు. సోమవారం గౌతమినగర్‌లోని ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గంలోని పాలకుర్తి, అంతర్గాం మండలాల టీఆర్ఎస్ ప్రతినిధులు, మండల స్థాయి, గ్రామస్థాయి కమిటీల ప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆడెపు రాజేశం అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైస్ ఎంపీపీ కొదురుపాక పవన్, అంతర్గాం, పాలకుర్తి మండలాధ్యక్షులు మాడ నారాయణరెడ్డి, చిట్టబోయిన రాజ్‌కుమార్, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగు, మాజీ జెడ్పీటీసీ పొన్నం రామలింగు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ

కోల్‌సిటీ: గోదావరిఖని శారదానగర్‌లోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో సోమవారం పేషెంట్లకు చైతన్య మానవ వేదిక ప్రతినిధులు పండ్లు పంపిణీ చేశారు. వేదిక సభ్యుడు నామనిశ్రీధర్ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గాంధీనగర్‌లోని అమ్మ వృద్ధుల ఆశ్రమంలో పెద్దంపేటకు చెందిన టీఆర్ఎస్ నాయకులు గడ్డం మధు తనతల్లి గట్టమ్మ జ్ఞాపకార్థం వృద్ధులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమారపు అరుణ్‌కుమార్ చేతుల మీదుగా దుస్తులు అందించారు.

గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందించాలి

- ఏడీ కార్యాలయం ఎదుట ధర్నా, రాస్తారోకో



రాజీవ్ రహదారిపై గణేశ్ ఉత్సవ కమిటీ రాస్తారోకో

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో నెలకొల్పిన గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందించాలని కోరుతూ గణేశ్ ఉత్సవ కమిటీ, విశ్వహిందు పరిషత్, భజరంగ్‌దళ్ నాయకులు సోమవారం శారదనగర్‌లోని ఏడీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. నాయకులు మాట్లాడుతూ.. వినాయ చవితి సందర్భంగా వినాయ మండపాలకు ఉచిత విద్యుత్ అందించాలని, దీనికోసం ప్రభుత్వం, పాలకులు, అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. గణపతి నవరాత్రుల సందర్భంగా కూడళ్ల వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటుచేయాలని కోరారు. గణేశ్ మండపాలకు ప్రత్యేక రుసుం పేరుతో డబ్బులు వసూళ్ల చేయడం సరికాదన్నారు. ఉచిత విద్యుత్ అందించడానికి భక్తులను ఏలాంటి ఇబ్బందులకు గురిచేయొద్దని కోరారు. అంతకుమందు రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు వేపూరి రాములుగౌడ్, అయోధ్య రవి, సదానందం, శ్రీనివాస్, సమ్మన్న, రఘు, నవీన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కస్తూరిబాకు బడి బయట బాలిక



సంగీతను పాఠశాలలో చేర్పిస్తున్న ఆప్తమిత్ర స్వచ్ఛంధ సంస్థ

రామగుండం: తల్లి మృతితో చదువుకు దూరమైన ఓ నిరుపేద బాలికను ఆప్తమిత్ర స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అంతర్గాం కస్తూరిబాగాంధీ విద్యాలయంలో చేర్పించారు. సోమవారం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు మాతంగి కనకరాజ్ మాట్లాడుతూ.. గోదావరిఖని రమేశ్‌నగర్‌కు చెందిన సుంకు సంగీత (11) తల్లి మృతితో చదువుకు దూరమైంది. ఈ నేపథ్యంలో సమస్యను గుర్తించిన ఆప్తమిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మాతంగి కనకరాజ్ బాలిక తండ్రిని ఒప్పించి అంతర్గాం కస్తూరిబాగాంధీ పాఠశాలలోవి చేర్పించారు. కార్యక్రమంలో అంతర్గాం, రామగుండం, పాలకుర్తి కసూ_రిబాగాంధీ ప్రత్యేకాధికారులు స్రవంతి, కవిత, స్వరూప తదితరులున్నారు.

లోకల్ వాయిస్

తాగునీరందించాలి



గోదావరిఖనిటౌన్: ఎల్‌బీనగర్, కేసీఆర్ నగర్, శారదనరగ్ మున్సిపల్ అధికారులు ప్రతిరోజు తాగునీరు అందించాలి. వారంలో రెండు రోజులు మాత్రమే నీటి విడుదల చేస్తున్నారు. దీంతో దూర ప్రాంతాల నుంచి తాగునీరు తెచ్చుకుంటున్నాం.

– ఉపేందర్, కేసీర్ నగర్

రోడ్డు మరమ్మతు చేయండి



రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 29 డివిజన్‌లోని రోడ్లు పూర్తిగా చెడిపోయాయి. నడవ లేని పరిస్థితి నెలకొంది. అలాగే వీధి దీపాలు, కాలువలను శుభ్రం చేయడం లేదు. దీంతో ఇక్కడి ప్రజలు ప్రతిరోజు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– మద్దెల దినేశ్, ఫైవింక్‌లైన్

వెండితెర



వీఐపీ 2
శ్రీనివాస(ఫోన్–241688)
11:30, 2:30, 6:30, 9:30.

అర్జున్‌రెడ్డి
రాజేశ్(ఫోన్–244807)
11:00, 2:00, 6:00, 9:15.

ఫిదా
న్యూఅశోక(ఫోన్– 244885)
11:30, 2:30, 6:00, 9:00.

జయ జానకి నాయక
ఊర్వశి(ఫోన్–244885)
11:30, 2:30, 6:00, 9:00.

గణపయ్యకు ప్రత్యేక పూజలు



రామగుండంలో అన్నదానం చేస్తున్న మేయర్, కార్పొరేటర్



ఎన్టీపీసీలో అన్నదానం చేస్తున్న జెడ్పీటీసీ సంధ్యారాణి



లక్ష్మీనగర్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ



యైటింక్లయిన్‌కాలనీలో పూజలు చేస్తున్న భక్తులు



గోదావరిఖని టౌన్‌లో శాకాంబరుడిగా గణనాథుడు



బకెట్‌లో వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న ప్రిన్సిపాల్

గోదావరిఖని/యైటింక్లయిన్‌కాలనీ/పాలకుర్తి/రామగుండం/జ్యోతినగర్/గోదావరిఖనిటౌన్: గోదావరిఖని లక్ష్మీనగర్‌లో మహారాష్ట్ర వినాయక మండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ సోమవారం పూజలు చేశారు. అనంతరం అడ్డగుంటపల్లి, మారుతినగర్, అశోక్‌నగర్, కల్యాణ్‌నగర్‌లలోని వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. యైటింక్లయిన్‌కాలనీలో గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. ఓల్డ్ షిర్కే క్వార్టర్స్‌లోని సిద్ధివినాయక మండపం వద్ద 51రకాల నైవేద్యాలు స్వామివారికి సమర్పించి పూజలు చేశారు. బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద సోమవారం అన్నదానం చేశారు. కాలనీలోని సిటీ వినాయకుడి వ ద్ద అధికారులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. తెలం గాణ చౌరస్తా సమీపంలోని వినాయకుడి వద్ద ఆర్జీ–2 జీఎం విజయబాబు, గోదావరిఖని టూటౌన్ సీఐ దేవారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఎన్టీపీసీ రామగుండం భీమునిపట్నంలోని గణపతి మండపంలో జరిగిన ప్రత్యేక పూజలో ఎస్సై చంద్రకుమార్ పాల్గొన్నారు. కృష్ణానగర్‌లోని మార్వాడి లైన్‌లోని వి నాయకుని సన్నిధిలో మేయర్ కొంకటీ లక్ష్మీనారాయణ అన్నదానం చేశారు. అన్నపూర్ణకాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని జెడ్పీటీసీ సభ్యురాలు కందుల సంధ్యారాణి ప్రారంభించా రు. రామగుండం అంబేద్కర్ కూడలిలో ఉన్న శ్రీవిఘ్నేశ్వర మిత్ర మండలి ఆధ్వర్యంలో కొంకటి లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ నస్రీన్‌బేగం,హౌజింగ్ బోర్డు కాలనీలో జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి అన్నదానం నిర్వహించారు. సప్తగిరి కాలనీలోని తాజోద్దీన్ బాబ ఆలయం వద్దనున్న వినాయకుడిని సోమవారం శాకాంబరుడిగా అలంకరించారు. అనంతరం 108 రకాల నైవేద్యాలు సమర్పించారు. ఎన్టీపీసీ రామగుండం పీటీఎస్‌లోని కేంద్రీయ విద్యాలయంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్‌మట్టి వినాయకుడిని బకెట్ నీటిలో నిమజ్జనం చేసి బకెట్‌లోని నీటిని మొక్కలకు పోశారు. పర్యావరణాన్ని రక్షించేందుకు మట్టిగణపతుల్నే వాడాలన్నారు.

కాలనీ రజక సంఘం అధ్యక్షుడిగా రాజమౌళి



యైటింక్లయిన్‌కాలనీ: రజకసంఘం యైటింక్లయిన్‌కాలనీ పట్టణాధ్యక్షుడిగా జాలిగపు రాజమౌళిని ఎన్నుకున్నారు. సోమవారం సీఈఆర్ క్లబ్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలోకమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపెల్లి రవీందర్, గౌరవాధ్యక్షుడిగా గుడికందుల భూమయ్య, ఉపాధ్యక్షుడిగా ఓరగంటి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడిగా జి.శేఖర్, ప్రధాన కార్యదర్శిగా వేములకొండ అశోక్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షుడు మామిడి ఆగయ్య, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మాక్ ఎలక్షన్స్



ఓటు వేస్తున్న విద్యార్థి

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని రమేశ్‌నగర్‌లోని ఉషోదయ హైస్కూల్‌లో విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన నిమిత్తం మాక్ ఎలక్షన్స్ సోమవారం నిర్వహించారు. విద్యార్థులు హెడ్‌బాయ్, హెడ్ గర్ల్, డెప్యూటీ హెడ్‌బాయ్, డెప్యూటీ హెడ్‌గర్ల్ స్థానాల కోసం పోటీచేశారు. ఈ ఎన్నికల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఓటు ప్రాధాన్యం, ఓటింగ్ ప్రక్రియ, అభ్యర్థుల ఎంపిక వంటి విషయాలు తెలుసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిపక్షానికి సంకెళ్లా..

జ్యోతినగర్: రైతులకు న్యాయం చేయమని కోరిన ప్రతిపక్షానికి సంకెళ్లా..ఇదేనా ప్రభుత్వ నీతి, న్యాయం అని రామగుండం మున్సిపల్ మాజీ చైర్మన్ బడికెల రాజలింగం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం ఎన్టీపీసీ రామగుండం ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్ అంబేద్కర్ విగ్రహం ముందు చేతులకు తాళ్లతో కట్టి నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణ పాల్గొని రైతుల సమస్యలు తెలియజేస్తే సభలో గొడవలు సృష్టించి కాంగ్రెస్ కార్యకర్తలపై దాడిచేయిం చడం సమంజసం కాదన్నారు. మాజీ మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు టీపీసీసీ ప్రధానకార్యదర్శి హర్కార వేణుగోపాలరావుతో పాటు 300 మందిపై అన్యాయంగా నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్పొరేషన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిలుక శ్రావణ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనలో , కార్పొరేటర్లు కొలిపాక సుజాత, కొలని కవితారెడ్డి, పెద్దెల్లి ప్రకాశ్, నాయకులు మాదరబోయిన రవికుమార్, జూపూడి అమరేశ్వర్, వంగ శ్రీనివాస్‌గౌడ్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

Zone Guide

పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శిగా రఘుగౌడ్



రామగుండం: ఇటీవల జిల్లాకేంద్రంలో జరిగిన పీఆర్‌టీయూ జిల్లా కమిటీ ఎన్నికల్లో కార్యదర్శిగా దాసరి రఘుగౌడ్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు కర్రు సురేశ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. తన నియామకానికి సహకరించిన పీఆర్‌టీయూ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి నరహరి లక్ష్మారెడ్డి, ఓదెలు, లక్ష్మీనారాయణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పీఆర్‌టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా రాజన్న



జ్యోతినగర్: పీఆర్‌టీయూ పెద్దపల్లి జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా లక్ష్మీపురం ప్రభుత్వపాఠశాల ఉపాధ్యాయుడు ఆకుల రాజన్న ఎన్నికైనట్లు పీఆర్‌టీయూ రాష్ట్ర ఎన్నికల అధికారి రాజు ఉత్తర్వులు జారీచేశారు. ఆయన మాట్లాడుతూ..ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. పీఆర్‌టీయూ రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల అధ్యక్ష, కార్యదర్శుల కు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి దరఖాస్తుల పరిశీలన

రామగుండం: ఐటీఐలో రెండో విడతలో భాగంగా మంగళ, బుధవారాల్లో స్వీకరించిన ప్రవేశాల దరఖాస్తుల ఒరిజినల్ సర్టిఫికెట్స్‌ను పరిశీలించనున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి తెలిపారు. ఇందుకు దరఖాస్తుదారులు (అభ్యర్థులు) తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఐటీఐలో హాజరుకావాలని కోరారు.

ఇంటర్వ్యూ



ఏ.విజయేందర్
అంశం : నవరాత్రోత్సవాలు
ఎస్సై, బసంత్‌నగర్

పాలకుర్తి:

ప్రశ్న: బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మొత్తం ఎన్ని వినాయక మండపాలున్నాయి?

జవాబు: 176 ఏర్పాటు చేశారు.

ప్రశ్న: నిర్వాహకులు తీసుకోవాల్సిన అనుమతులు ఏమిటి?

జవాబు: పోలీస్‌స్టేషన్‌లో సమాచారమందించాలి. మండపాల నిర్వహణకు కావాల్సిన విద్యుత్‌కు సైతం అనుమతి తప్పనిసరిగా ఉండాలి.

ప్రశ్న: వినాయక నిమజ్జనం సందర్భంగా డి.జె. సౌండ్ సిస్టం వినియోగించొచ్చా?

జవాబు: డి.జె. సౌండ్ సిస్టం నిషేధం. ఇప్పటికే అన్ని గ్రామాల నిర్వాహకులకు ఆయా గ్రామాల జె.పి.ఒ.ల ద్వారా సమాచారం అందించాం. ఎవరైనా డి.జె.లు వాడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు.

ప్రశ్న: నిర్వాహకులకు సూచనలు?

జవాబు: ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి. ప్రతి మండపం వద్ద పాయింట్ బుక్ ఏర్పాటు చేయాలి. ప్రతిరోజు మండపం వద్ద నిద్రించే కమిటీ సభ్యుల వివరాలను అందులో రాయాలి. రాత్రి పది గంటలు దాటితే సౌండ్ సిస్టం వినియోగించొద్దు.



ముత్తారం: లద్నాపూర్‌లో మంథని పెద్దపల్లి ప్రధాన రహదారిని ఆనుకుని స్థానిక రైస్‌మిల్ సమీపంలో వంగిపోయిన విద్యుత్ స్తంభంతో ప్రమాదం పొంచి ఉంది. నివాస గృహాల మధ్యలో వంగిపోయిన విద్యుత్ స్తంభం ఎప్పుడు కూలిపోతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి స్తంభానికి మరమ్మతు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440381258

శిథిలావస్థలో పంచాయతీలు

- పట్టించుకోని పాలక వర్గం
- పూర్తికాని నిర్మాణాలు
- ఆరుబయటే సమావేశాలు



శిథిలావస్థకు చేరుకున్న బేగంపేట పంచాయతీ భవనం

రామగిరి(సెంటినరీకాలనీ):రామగిరి మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాలకు పక్కా భవనాలు కరువయ్యాయి. కొన్ని కార్యాలయాలు అద్దె భవనాల్లో సాగుతుండగా మరికొన్ని శిథిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడు కూలుతాయోననే భయంతో కాలంవెల్లదీస్తూ సమావేశాలను ఆరుబయటే కొనసాగిస్తున్నారు. ఇంకొన్ని ఒకటిరెండు గదులతో ఇరుకుగా ఉన్నాయి. కొన్నింటి నిర్మాణాలు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో అర్ధంతరంగా నిలిచిపోయాయి. రామగిరి మండలంలో 12 పంచాయతీలు ఉండగా కేవలం నాలుగింటికే పక్కా భవనాలు ఉన్నాయి. అందులో కల్వచర్ల, బేగంపేట గ్రామ పంచాయతీ కార్యాలయాలను దశాబ్దాలక్రితం నిర్మించగా వాటికి ఇప్పటివరకు మరమ్మతు చేపట్టకపోవడంతో అవి కూడా శిథిలావస్థకు చేరుకున్నాయి. మండలంలోని రామయ్యపల్లి, చందనాపూర్, రత్నాపూర్, కల్వచర్ల, బేగంపేట గ్రామాల్లోని పురాతన భవనాలు ఇరుకుగా మారాయి. ప్రతీ కార్యక్రమ కార్యాలయం ఆవరణలో టెంట్లను ఏర్పాటు చేసి నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. బేగంపేట గ్రామంలో పంచాయతీ భవనానికి నిధులు మంజూరైనా నేటి వరకు ప్రారంభానికి నోచుకోవడం లేదు. లద్నాపూర్, ఆదివారంపేట గ్రామాల్లో అద్దె భవనాల్లోనే కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఈ–పంచాయతీలను ఏర్పాటు చేసినా కనీస వసతులు కల్పించకపోవడంతో కంప్యూటర్లు నాయకుల ఇళ్లకే పరిమితమయ్యాయి. పరిపాలన సౌకర్యంకోసం చిన్న మండలాలు రూపకల్పన చేసినప్పటికీ గ్రామాల్లో పాలన వ్యవస్థకు సరిగా వసతులు కల్పించడంలో విఫలం అయింది. పాలకులు స్పందించి గ్రామస్థాయిలో పంచాయతీ భవనాలు నిర్మించడంతో పాటు పాలనవ్యవస్థను దారిలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

న్యూస్ బాక్స్

సామూహిక సెలవు మంజూరు చేయాలని వినతి

కమాన్‌పూర్: 1న పంచాయతీ కార్యదర్శులకు ఒకరోజు సామూహిక సెలవు మంజూరు చేయాలని కోరుతూ మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. సీపీఎస్ కొత్త విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 1న పంచాయతీ ఉద్యోగులు తలపెట్టిన నిరసనలో పాల్గొనేందుకు సెలవు ఇవ్వాలని కోరుతూ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. రవి, మారుతి. రత్నకుమారి, భగవాన్‌రెడ్డి, రాంమోహన్, సురేష్ ఉన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

ముత్తారం:మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోమవారం స్కూల్ కాంపెక్స్ సమావేశం నిర్వహించారు. రిసోర్స్‌పర్సన్స్ గిరిధర్, రవిందర్‌రెడ్డి, రవిలు ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు కనీస సామర్థ్య సాధన కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. 3 నుంచి 9వ తరగతి విద్యార్థులకు కనీస సామర్థ్య సాధనకు తెలుగు, ఇంగ్లిష్, గణితంలపై పునర్విమర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాంప్లెక్స్ హెచ్‌ఎంలు హైమావతి, నిర్మలామేరి తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో 104 సేవలు

ముత్తారం: మండలంలోని అడవిశ్రీరాంపూర్, పారుపెల్లి గ్రామాల్లో సోమవారం 104 సిబ్బంది గ్రామస్తులకు వైద్యసేవలు అందించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాల్లో గ్రామస్తులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

ప్రజావాణికి స్పందన కరువు

ముత్తారం:మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి స్పందన కరువైంది. గతంలో చేసుకున్న దరఖాస్తుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో దరఖాస్తులు ఇచ్చేందుకు రాలేదు. సమయం ముగిసే వరకు అధికారులు కాలక్షేపం చేశారు. ఒంటిరి మహిళల పింఛన్‌కోసం రెండు, ఆసరా పింఛన్‌కోసం ఒకటి దరఖాస్తు వచ్చినట్లు తహసీల్దార్ ఇందారపు పుష్పలత తెలిపారు. ఇన్‌చార్జి ఎంపీడీవో విజయ్‌కుమార్, ఆర్‌ఐలు భగవంతరావు పాల్గొన్నారు.

పెన్షన్ విద్రోహ దినం పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ముత్తారం: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో సెప్టెంబర్1న నిర్వహించనున్న పెన్షన్ విద్రోహ దినం పోస్టర్‌ను సోమవారం టీసీపీఎస్ఈఏ నాయకులు ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లింగం శ్రీనివాస్ మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1న అమలులోకి వచ్చిన నూతన పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవు నిర్వహించడంతోపాటు అన్ని జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవికుమార్, మండల అధ్యక్షుడు మారెల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఘరీఫ్, నాయకులు రఘు, శ్రీనివాస్, చేగొండి రాజ్‌కుమార్, అక్కపాక రాజమౌళి, రాజిరెడ్డి, రాకేశ్, రాజేశ్వర్‌రెడ్డి, రాజు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కాలువ నిర్మించకుంటే ఆమరణ దీక్ష



మాట్లాడుతున్న ఎంపీటీసీ మల్లేశ్వరి

ముత్తారం:మండలంలోని కేశనపల్లి శివారులోని కొర్లకుంట సమీపం నుంచి అడవిశ్రీరాంపూర్ శివారులోని కొత్తమాటు చెరువును అనుసంధానం చేస్తూ సాగునీటి కాలువను నిర్మించకపోతే వచ్చే నెల 11న ఆమరణ దీక్ష చేపట్టనున్నట్లు అడవిశ్రీరాంపూర్ ఎంపీటీసీ మూగ మల్లేశ్వరి రాయగట్టు పేర్కొన్నారు. సోమవారం గ్రామంలో రైతులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కొత్తమాటు చెరువు మత్తడి పారితేనే బంజెరు కుంట, ఊర చెరువు, మర్రి చెరువు, నల్ల చెరువు, కోయ చెరువు, కోయమాటు, మర్రివాగు, నల్లవాగు, భతుకమ్మ కుంటలకు జలకళ వస్తుందని వెయ్యి ఎకరాల వరకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఎమ్మెల్యేకు సానుకూలంగా స్పందించారని అయితే ప్రతిపక్ష నాయకులు అధికారులకు ప్రతికూల సమాచారం ఇచ్చి తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బూపెల్లి మొగిళి, నాయకులు గట్టు భూమయ్య, ఆరెళ్ళి ప్రకాశ్, రామకృష్ణ, పుప్పాల మహెందర్, రైతులు షేరు రాజయ్య పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

మురికి కాలువ శుభ్రం చేయించాలి

ముత్తారం:మండలంలోని ఓడేడ్ 4వ వార్డులో మురికికాలువలు శుభ్రం చేయించకపోవడంతో



దుర్గంధం వెలువడుతున్నాయి. దాదాపు మూడేళ్ల నుంచి మురికికాలువలు శుభ్రం చేసిన దాఖలాలు లేవు. మురికికాలువల శుభ్రం గురించి అనేక మార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైన మురికికాలువలను శుభ్రం చేసి గ్రామస్తులను రోగాల బారి నుంచి కాపాడాలి.

- నరెడ్ల గంగారామ్, ఓడేడ్

సీసీ రోడ్లు నిర్మించాలి

ఓడేడ్ 10వ వార్డులో అంతర్గత రహదారుల పరిస్థితి అధ్వానంగా తయా



రైంది. చిన్నపాటి చినుకులు పడినా రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయి. రోడ్ల పైన కాలినడకన కూడా కష్టతరంగా మారుతోంది. అధికారులు స్పందించి సీసీరోడ్లు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలి.

- ఓగులవేన రాజేశ్, ఓడేడ్

వెండితెర



వీఐపీ2
శ్రీనివాస(ఫోన్–241688)
అర్జున్‌రెడ్డి
రాజేశ్(ఫోన్–244807)
ఫిదా
న్యూఅశోక(ఫోన్– 244885)
జయ జానకి నాయక
ఊర్వశి(ఫోన్–244885)
కమాన్‌పూర్
లై
వెంకటేశ్వర
11:00, 2:00, 6:00, 9:00.

తహసీల్దార్ ఎదుట పాతనేరస్తుల బైండోవర్


కమాన్‌పూర్: కమాన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆయాగ్రామాలకు చెందిన పలువురు పాతనేరస్తులను సోమవారం తహసీల్దార్ రాజమణి ఎదుట బైండోవర్ చేసినట్లు కమాన్‌పూర్ పోలీసులు తెలిపారు. గోదావరిఖనిలో జరిగిన హత్య సంఘటన నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరుగకుండా ముందస్తుగా పాత నేరస్తులను అరెస్టుచేసినట్లు పోలీసులు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంఆర్ టీకాలు

ముత్తారం:మండలం పరిధిలోని 8 గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం వైద్య సిబ్బంది చిన్నారులకు రుబెల్లా టీకాలు వేశారు. మండలంలోని ముత్తారం, కాసర్లగడ్డ, ఓడేడ్, వెంకటేశ్వర్లపల్లి, అడవిశ్రీరాంపూర్, అమరాబాద్, పారుపెల్లి, శాలగుండ్లపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు రుబెల్లా టీకాలు వేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

నేడు 12 గ్రామాల్లో..
మండలంలోని 12 గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నేడు చిన్నారులకు వైద్యసిబ్బంది రుబెల్లా(ఎంఆర్) టీకాలు వేస్తారని వైద్యాధికారి డాక్టర్ ప్రణవ్ తెలిపారు. కేశనపల్లి, తెనుగుపల్లి, దరియాపూర్, పోతారం, హరిపురం, మైదంబండ, సర్వారం, మచ్చుపేట, లక్కారం, ఖాజీపల్లి, ఆదివారంపేట, లద్నాపూర్, రాజాపూర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలో చిన్నారులకు టీకాలు వేస్తారని ఆయన వివరించారు.

ఆది దేవుడికి ప్రత్యేక పూజలు



కమాన్‌పూర్‌లో గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు



ముత్తారం : ఉయ్యాలపై ఆసీనుడైన వినాయకుడు

మంథని: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు సోమవారం ఆది దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపయ్య ఇష్టమైన వంటకాలను నైవేద్యంగా సమర్పించారు.

కమాన్‌పూర్‌లో..
కమాన్‌పూర్: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని ఆయాగ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

ఆకట్టుకుంటున్న ఉయ్యాల వినాయకుడు
ముత్తారం: లద్నాపూర్ శ్రీదేవి భూదేవి సహిత గోదారంగ నాయక, శివనాగేంద్ర ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఉయ్యాల వినాయకుడి విగ్రహం ఆకట్టుకుంటోంది. విద్యుత్ కాంతుల వెలుగులో మైమరిపిస్తోంది. ఉయ్యాల వినాయకుడికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎదగాలి

కమాన్‌పూర్: గ్రామీణ క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు ఎదగాలని జెడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో సోమవారం మండల స్థాయి అండర్–14, అండర్– 16 క్రీడ పోటీలను జెడ్పీటీసీ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు శారీర దృఢత్వం పెరుగుతుందన్నారు. సర్పంచ్ కొంతం సత్యనారాయణ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, అడెపు రమేశ్, ఎస్ఎంసీ చైర్మన్ అబ్జు, ఎంఈవో సంపత్‌రావు, పీడీ సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ఆడండి
మంథని: ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని అప్పుడే విజయం సొంతమవుతుందని ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మంథని మండల స్థాయి క్రీడా పోటీలను మంథని సర్పంచ్ పుట్ట శైలజ, ఎంపీపీ ఏగోళపు కమల ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్, ఎంఈవో లక్ష్మి ఉన్నారు.

ముత్తారం:మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో సోమవారం స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ప్రారంభమయ్యాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాల, బాలికలకు నిర్వహించే కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్‌లో భాగంగా సోమవారం బాలికలకు పోటీలు నిర్వహించారు. హెచ్ఎంలు హైమావతి, నిర్మలామేరి, పీఈటీలు రజిత, సునిత, స్వప్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



కమాన్‌పూర్‌లో కబడ్డీ అడుతున్న క్రీడకారులు

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ
ఖేల్
మంథని: వరంగల్ జిల్లా పరకాలలో ఈనెల27న జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మంథనికి చెందిన షిటోరియా శికోకాయ్ కరాటే విద్యార్థులు ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు. బ్లాక్ బెల్టు స్పారింగ్ విభాగంలో మూగ శివాణి వెండి పతకం, సబ్ జూనియర్ స్పారింగ్‌లో వాజిద్ పాషా బంగారు పతకం, కటాలో కావేటి శివ గణేశ్ వెండి, చిప్పకుర్తి మారుతి కాంస్య పతకం సాధించినట్లు కరాటే కోచ్ కావేటి సమ్మయ్య తెలిపారు. స్పారింగ్‌లో గేయ శ్రీరాం,దోంతుల విశ్వక్ తేజ శ్రీరాం కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు.

కేశనపల్లి వీఆర్‌వోగా శ్రీనివాస్

ముత్తారం: మండలంలోని కేశనపల్లి క్లస్టర్ వీఆర్‌వోగా పానుగంటి శ్రీనివాస్‌ను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు తహసీల్దార్ ఇందారపు పుష్పలత తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మండలం పరిధిలో వీఆర్‌వోల కొరత ఉందని దీంతో రెవెన్యూ పాలనకు ఆటంకం కలుగుతోందని కలెక్టర్‌కు విన్నవించడంతో ధర్మారం మండలంలో వీఆర్‌వోగా పని చేస్తున్న శ్రీనివాస్‌ను ఇక్కడికి బదిలీ చేయగా విధుల్లో చేరాడని తెలిపారు.

భూముల వద్దే ప్రజాభిప్రాయం సేకరించాలి

కమాన్‌పూర్: ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితుల వద్దనే ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జీ.ఎస్.నందు, కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు ఇనగంటి జగదీశ్వర్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం వారు మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యే. ఎంపీ వారి పార్టీ ప్రచారం కోసమే ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో మీటింగ్‌లు పెట్టుకుంటున్నారే తప్పా నిర్వాసితులకు న్యాయం చేసే విధంగా లేదన్నారు. న్యాయం కోసంవెళ్లిన కాంగ్రెస్ నాయకులపై దాడి చేయించడం హేయమైన చర్య అన్నారు. ఎంపీ బాల్క సుమన్‌కు ధైర్యం ఉంటే ఓయులో మీటింగ్ పెట్టి 2013 జీవో ప్రకారం భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కి చెందిన 300 మందిపై పెట్టిన కేసులు పిరికి చర్య అభివర్ణించారు. శ్రీధర్‌బాబుపై ఎంపీ, ఎమ్మెల్యే మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు.

Zone Guide

రుణాల లబ్ధిదారుల ఎంపిక కోసం ఇంటర్వ్యూలు

ముత్తారం: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈనెల31న ఎస్సీ కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికకోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రాబ్యాంక్ బేగంపేట, కేడీసీసీ మంథని, ఎస్‌బీఐ ఏడీబీ మంథని బ్యాంక్‌ల పరిధిలోని యూనిట్ల లబ్ధిదారుల ఎంపికకోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆయన సూచించారు.

30న టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

ముత్తారం: ఈనెల 30న రామగిరి మండలం సెంటినరీకాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించే నియోజకవర్గ టీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూసర్వే గురించి రైతు సమన్వయ సంఘాల ఏర్పాటు కోసం నిర్వహిస్తున్నట్లు టీఆర్ఎస్ మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, రైతులు హాజరుకావాలని కోరారు.

ఇంటర్వ్యూ



అండాల్
అంశం : అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణ
సూపర్‌వైజర్, కమాన్‌పూర్

ప్రశ్న: మండలంలో ఎన్ని అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయి?
జవాబు: మండలంలో ఏడు గ్రామపంచాయతీల పరిధిలో 28 సెంటర్లు ఉన్నాయి.
ప్రశ్న: ఎన్ని కేంద్రాలకు పక్కా భవనాలు ఉన్నాయి?
జవాబు: ఏడు కేంద్రాలకు పక్కా భవనాలు ఉన్నాయి. మిగతా కేంద్రాలు అద్దె భవనాలు. ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్నాయి.
ప్రశ్న: కొత్త భవనాలు మంజూరయ్యాయా?
జవాబు: మండలంలోని గుండారం–2, ఆదర్శన నగర్‌లో పక్కా భవనాలు నిర్మించడానికి ప్రతిపాదనలు వచ్చాయి.
ప్రశ్న: అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టులు ఎన్ని ఖాళీగా ఉన్నాయి?
జవాబు: మండల పరిధిలో గుండారం అంగన్‌వాడీ–3 టీచర్ పోస్టు పెండింగ్‌లో ఉండగా పేరపల్లి, నాగారం, గుండారం–2 కేంద్రాల్లో ఆయాపోస్టులు ఖాళీగా ఉన్నాయి.
ప్రశ్న: 28 కేంద్రాల్లో ఎంత మంది ప్రీస్కూల్ పిల్లలు ఉన్నారు.?
జవాబు: 370 మంది పిల్లలు చేరారు.
ప్రశ్న: గర్భిణి, బాలింతలు ఎంత మంది పౌష్టికాహారం పొందుతున్నారు?
జవాబు: 193 మంది గర్భిణి, 124 మంది బాలింతలకు సరిపడా పౌష్టికాహారం అందిస్తున్నాం.

- కమాన్‌పూర్

అలుపెరగని ఆట

- క్రీడల్లో సత్తా చాటుతున్న జిల్లా వాసులు
- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ
- నేడు 'జాతీయ క్రీడా దినోత్సవం'

సాక్షి
మంగళవారం । ఆగస్టు । 29 । 2017
8&9



క్రికెట్ అనగానే సచిన్, ధోనీ గుర్తుకొస్తారు. టెన్నీస్‌లో సోనియా మిర్జా, బాడ్మింటన్‌లో సైనా నెహ్వాల్, పీవీ.సింధు, చదరంగంలో విశ్వనాథ్ ఆనంద్ వీరంతా ఆటల తోనే గుర్తింపు పొందారు. ఆయా ఆటల్లో వారి ప్రావీణ్యం ప్రద ర్శిస్తున్నారు. ఎందరో జాతీయ అంతర్జాతీయ క్రీడాకారుల స్ఫూర్తితో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన పలువురు జాతీయ అంతర్జాతీయ క్రీడావేదికలపై ప్రతిభ కన బరుస్తున్నారు. జిల్లా కీర్తిని చాటుతున్నారు. పేదరికాన్ని, వైకల్యాన్ని జయించి క్రీడా విజేతలుగా నిలిచారు. నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కొంతమంది విజయగాథ..




పరుగు పెడితే పతకమే..

- జాతీయక్రీడల్లో రాణిస్తున్న ఎండపల్లి చిన్నారులు

వెల్గటూరు(ధర్మపురి): పరుగే ప్రాణంగా ట్రాక్‌పై దిగితేనే వింటి నుంచి విడిచిన బాణంలా గమ్యా న్ని చేరుతూ పథకాల పంట పండిస్తున్నారు వెల గటూర్ మండలం ఎండపల్లి చిన్నారులు. అలాగని వారంతా ఎక్కడో పట్నంలో ఉండి చేయితిరిగిన గురువుల మధ్యన శిక్షణ పొందలేదు. స్థానిక హైస్కూల్లో చదువుతూ జాతీయక్రీడాకారుడైన బైకని కొమురయ్య ఆధ్వర్యంలో గ్రామ శివారు లో ఉన్న బైపాస్‌రోడ్డునే ట్రాక్ కాగా మార్చుకు న్నారు. చిన్నపాటి స్కూల్ గ్రౌండే శిక్షణ కేంద్రంగా శిక్షణ పొంది జాతీయస్థాయిలో రాణి స్తూ పరుగుల వీరులుగా గుర్తింపు సాధిస్తున్నారు.

క్రీడా గ్రామంగా ఎండపల్లి

జాతీయస్థాయిలో ఎండపల్లి క్రీడాగ్రామంగా గుర్తింపు సాధించింది. ఎండపల్లి హైస్కూల్‌కు చెందిన విద్యార్థుల వాలీబాల్ ప్రతిభ మూడు దశాబ్దాలుగా జిల్లా వాసులకు సుపరిచితమే. ఇటీవల జాతీయ క్రీడాకారుడు బైకని కొము రయ్య ప్రోత్సాహంతో గ్రామం నుంచి మెరిక ల్లాంటి పరుగుల చిరుతలు వెలుగులోకి వచ్చారు. వారు క్రాస్‌కంట్రీ, రేస్‌వాకింగ్ రిలే అథ్లెటిక్స్‌ర న్నింగ్‌లో ఏస్థాయి పోటీలయినా సరే పథకాలు సాధించటమే వారి లక్ష్యం.



ట్రాక్‌పై ఎక్కితే పతకం సాధించుడే

ఇంటర్ చదువుతున్న శ్రీకాంత ట్రాక్‌పై ఎక్కితే పతకం ఖాయం. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ఇతనికి పరుగు పందెంపై ఉన్న శ్రద్ధ పట్టుదల సాయ్ సెలక్షన్స్ వరకు తీసుకెళ్లాయి. ఇటీవల తెలంగాణ స్థాయిలో జరిగిన సెలక్షన్‌లో మెదక్‌లోని సాయ్‌కి ఎంపికయ్యాడు.



జాతీయస్థాయిలో రాణిస్తున్న శివాని


ఎండపల్లి హైస్కూల్లో 7వ తరగతి చదువు తోంది. ఒక్కసారైనా జాతీయ క్రీడల్లో పతకం సాధించాలని లక్ష్యంతో జాతీయ క్రీడల్లో రాణి స్తోంది. ఇప్పటికే వడోదర, వైజాగ్‌లో జరిగిన 300 మీటర్స్ పరగు పందెంలో జాతీయ అథ్లెటిక్స్‌లో పాల్గొంది. 8 స్టేట్ మీట్లలో ఒక గోల్డ్ ఒక సిల్వర్ మెడల్ సాధించింది.



నడకలో ఇతడికి లేదు సాటి

నడక పోటీల్లో చీకటి నవీన్ కుమార్ పతకాల పంటను పండిస్తు న్నాడు. ట్రాక్ పై రేస్‌వాకింగ్ మొదల యిందంటే ఎవరికీ ఛాన్స్ ఇవ్వకుండా గమ్యానికి దూసుకెళ్తాడు. ఇతని ప్రతిభను గుర్తించి గత ఏడాది ఖమ్మం జిల్లాని సాయ్ కి ఎంపిక చేశారు.జాతీయ క్రీడల్లో బంగారు పథకం సాధించాలని లక్ష్యంతో దూసుకెళ్తున్నాడు.

జాతీయస్థాయికి ఎదగాలి..



పరుగు పందెంలో ఆసక్తి ఉన్న విద్యార్థులను గుర్తించి నిత్యం శిక్షణ ఇస్తున్నా. నేను ధర్మారం మోడల్‌స్కూల్లో పీఈటీగా పని చేస్తున్నాను. ఎండపల్లి క్రీడా కారులను జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దటమే నా లక్ష్యం.

– బైకని కొమురయ్య, జాతీయ క్రీడాకారుడు, కోచ్

కబడ్డీ కేరాఫ్ నూకలమర్రి

- 33 ఏండ్లుగా జిల్లా స్థాయి పోటీల నిర్వహణ
- జాతీయస్థాయిలో గుర్తింపు



కబడ్డీ ప్రాక్టీస్‌లో నూకలమర్రి యువత

వేములవాడ/వేముల వాడఅర్బన్: కబడ్డీ అంటేనే నూకలమర్రి అని జిల్లావాసులు చెప్పుకుంటుంటారు. వేముల వాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో కబడ్డీ ఆటే వారికి ఆటవిడుపు... ఆనందం... అహ్లాదం. ఆటే వారి ధ్యాస, మైదానమే వారికి మరోలోకం. పట్టుదలే వారి ఊపిరి, ఆత్మస్థైర్యమే వారి ఆయుధం. అందుకే వారంతా జాతీయస్థాయిలో రాణించి ఘన విజయాలు సాధించు కుంటూ అందరి మన్ననలు పొందారు. గిరిగీసి బరిలోకి దిగారంటే విజయం సొంతం కావాల్సిందే. అవతలి జట్టు ఎంత పటిష్టమైన స్థితిలో ఉన్నా... నూకలమర్రి కబడ్డీ ప్లేయర్లు తొడగొట్టి సవాల్ చేస్తూ వారి ఓడించేందుకు కంకణం కట్టుకుంటారు. మారుమూల ప్రాంతం నుంచి 20 మందికి పైగా జాతీయస్థాయి పోటీల్లో ఆడిన ఘనత వీరే దక్కించుకున్నారు.

కబడ్డీ ప్లేయర్లకు పుట్టినిల్లు

నూకలమర్రి అంటే ఒకనాటి కల్లోల పల్లె. 1980 దశకంలో చైతన్య బీజాలు పడ్డాయి. ఈ ప్రాంతంలో పని చేసిన విప్లవ పార్టీలు తమ కార్యకలాపాలను విస్తరించే దిశలో యువజన సంఘాలను ప్రోత్స హించాయి. ఈ క్రమంలోనే అప్పటి యువతరం అంతా యువజన సంఘాలు ఏర్పాటు చేసుకున్నారు. 1982లో చైతన్య యూత్‌క్లబ్ వెలిసింది. వీరి ప్రస్తానం స్పోర్ట్స్ క్లబ్‌లుగా పరిణతిచెందాయి. చదు వులు కొనసాగిస్తూనే.. ఖాళీ సమయాల్లో కూలీ పనులు చేసుకుంటూ పైసాపైసా కూడబెట్టుకుని యువజన సంఘాలను బలోపేతం చేసుకు న్నారు. క్రీడాకారులను ప్రోత్సహించారు. గ్రామీణ క్రీడలు అంతరించి పోతున్న క్రమంలో కబడ్డీ జట్టు కట్టారు. క్రమక్రమంగా ఎదిగి ఈ గ్రామంలో ఇప్పటికే రెండు వందలకు పైగా క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో కబడీ ఆడారు. ఇలా వీరి ప్రస్తానం మండల స్థాయి నుంచి మొదలుకుని జాతీయ స్థాయి వరకు కొనసాగుతూనే ఉంది. 1984 నుంచి ఏటా జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు.

ఒకే కుటుంబంలోంచి ....

నూకలమర్రి గ్రామంలోని అనేక కుటుంబాల్లో ముగ్గురు, నల్గురు కబడ్డీ క్రీడాకారులుగా ఎదుగుతూ వచ్చారు. గ్రామా నికి చెందిన రోమాల అంజయ్య, అతని కుమా రుడు అంజనీకుమార్, కూతురు రోమాల మానసలు ఆడారు. గుగులోతు తిరుపతి, గుగులోతు సునీత అక్కా తమ్ముడు కబడ్డీ ఆడుతు న్నారు. బొడ్డు రాములు, బొడ్డు నారాయణ సోదరులు జిల్లా స్థాయిలో రాణించారు. సీహెచ్.నర్సింగారావు, సంప త్‌రావు సోదరులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు. గోలి మోహన్, తిరుపతి, సుమన్ ముగ్గురు సోదరులు కబడ్డీ మేటి ఆడగాల్లుగా నిలుస్తున్నారు. సామల్ల రజిత ఆమె సోదరుడు రజనీకుమా ర్‌లు కబడ్డీ రాణిస్తున్నారు. దొంతుల అంజనీకుమార్ ఆయన కుమారుడు దొంతుల అచ్యుత్, ఆయన సోదరుడు దొంతుల రాజులు కబడ్డీ ఆటలో కొనసాగుతున్నారు. గుగులోతు తిరుపతి, గుగు లోతు గణేశ్ సోదరులు. కొమ్ము దేవయ్య, కొమ్ము రణధీర్ సోదరులు. గంగుల అనూష సోదరుడు మహేశ్ కబడ్డీ క్రీడాకారులే.

చిన్నబోయిన వైకల్యం..

- జాతీయ, అంతర్జాతీయక్రీడా పోటీల్లో ఫారూఖ్ అహ్మద్ సత్తా
- 60కి పైగా పతకాలు

కరీంనగర్‌స్పోర్ట్స్: పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు.. శోధించి సాధించాలనే ధీమాతో ఉన్నప్పుడే విజయం మీ ముగింట వాలిపోతుందంటారు.. అంతేనా అనుకుంటే సంకల్పం ముందు వైకల్యం బలాదూర్ అని నిరూపించాడు కరీంనగర్‌కు చెందిన దివ్యాంగ క్రీడ కారుడు ఫారూఖ్ అహ్మద్. 2002 నుంచి తన క్రీడా పయ నంలో ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాష్ట్రా నికి, దేశానికి ప్రాతినిధ్యం వహించి 60 కిపైగా పతకాలు సాధించాడు ఈ ఆటోవాలా. కరీంనగర్ కార్ఖానగడ్డకు చెందిన ఫారూఖ్ అహ్మద్‌కు మూడేళ్ల వయసులోనే పోలియో సోకింది. అప్పటి నుంచి వీలుచైర్‌కే పరిమితమ య్యాడు. ఏదైనా సాధించాలనే తపన తన వయసు పెరిగిన కొద్దీ ఆశయం మరింత ధృడంగా చేసుకున్నాడు. చిన్నతనంలోనే గల్లీలో ఆటలు ఆడుతూ ఆటలపై ఆసక్తి పెంచుకున్నాడు. తొలుత బ్యాడ్మింటన్, ఫెన్సింగ్‌లో రాణించి ఆపై పారా ఒలింపిక్ లాంటి మెగా పోటీల్లో పాల్గొని తదుపరి వీల్‌చైర్ అంతర్జాతీయ క్రికెట్‌లో రాణిస్తున్నాడు. ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన అంతర్జా తీయ వీల్‌చైర్ క్రికెట్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించి ఫైనల్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసి మూడు వికెట్లు తీశాడు.



సాధించిన పతకాలు, కప్పలు

జాగ్రఫీ చానల్‌తో...

తొలుత పారా ఒలింపిక్‌లో బ్యాడ్మింటన్, ఫెన్సింగ్ క్రీడ ల్లో పాల్గొని ఎన్నో బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించాడు. ఓరోజు ఇంట్లో నేషనల్ జాగ్రఫీ చానల్ చూస్తుండగా అందులో వీల్‌చైర్‌తో క్రికెట్ పోటీలు ఆడు తున్న దృశ్యాన్ని చూసిన ఫారూఖ్ తను కూడా క్రికెట్ ఆడాలనే ఆశయాన్ని పెట్టుకున్నాడు. స్నేహితుల సహాయంతో క్రికెట్ ప్రాక్టీస్ చేశాడు. నేడు విజయం సాధించాడు.

ప్రోత్సహించండి

2002 నుంచి నా క్రీడా ప్రస్థానం మొదలైంది. ప్రతీసారి పాల్గొన్న పోటీల్లో ఎన్నో ఆర్థిక పరమైన ఇబ్బందులు. ఇన్ని పతకాలు సాధించినా కనీసం ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకం అందకపోవడం నిరుత్సాహ పరుస్తుంది. పక్కదేశాలు వికలాంగు లు ఆటల్లో రాణిస్తే ఆర్థికంగా, ఉద్యోగ పరంగా ఆవకాశాలు కల్పిస్తున్నాయి. ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తే మరిన్ని పతకాలు తీసుకొస్తా.

–ఫారూఖ్ అహ్మద్

ఆటో నడుపుతూ... అప్పు చేస్తూ...

జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనాలంటేనే ఆర్థికభారం. విక లాంగుల క్రీడల్లో పాల్గొనాలంటే మరొకరిసాయం ఉండా ల్సిందే. అలాంటిది దేశ క్రీడ పతకాన్ని రెపరెప లాడించాలనే ధ్యేయాన్ని పెట్టుకున్న ఫారూఖ్ అహ్మద్ 15 ఏళ్లుగా ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ ఒక్కో మెట్టు ఎక్కాడు. జాతీయ, అంతర్జాతీయ పోటీలకు ఎంపికై నప్పుడల్లా ఎంత సంబురపడ్డాడో అంతే భయపడేవాడు. పోటీల్లో పాల్గొనాలంటే ఆర్థికంగా ఉండాలి. ఖర్చుల కోసం ఆటో నడుపుతూ అప్పులు చేస్తూ పోటీల్లో పాల్గొని దేశానికి పతకాలు తెచ్చిపెట్టాడు. ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి ప్రోత్సాహకం అదించకపోవడం గమనార్హం.

రుద్రంగి నుంచి ఢిల్లీ వరకు..

- సామాన్య కుటుంబంలో పుట్టి జాతీయ క్రీడాకారుడిగా ఎదిగిన బాబు

రుద్రంగి(చందుర్తి): రుద్రంగి మండల కేంద్రానికి చెందిన సింగారపు నర్సవ్వ–పోశయ్య దంపతుల రెండో సంతానంలో బాబు. వైకల్యంతోనే జన్మించాడు. పోలియో కారణంగా అతని కుడికాలు పూర్తిగా చచ్చు బడింది. తల్లిదండ్రులు కూలీపని చేస్తూ బాబును స్థానిక సర్కార్ బడిలోనే పదో తరగతి వరకు చదివించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఆర్థిక ఇబ్బందులు ఎదు రుకావడంతో చదువుకు స్వస్తి చెప్పాడు. కానీ వాలీబాల్ తోపాటు బ్యాడ్మింటన్‌లో రాణించాలనే లక్ష్యాన్ని వదు లుకోలేదు. తోటి క్రీడాకారులు ఆడే విధానాన్ని చూసే ఆటల్లో నైపుణ్యం పెంచుకున్నాడు. రాష్ట్రంలో జరిగే పోటల్లో పాల్గొని సత్తా చాటుతున్నాడు.

2013 ప్రారంభమై జాతీయ పోటీల ప్రస్థానం

- గల్లీ ఆటగాడు అనుకున్న బాబు ఢిల్లీ ఆటగానికి ముందు వరుసలో నిలిచాడు. 2013లో జాతీయస్థా యికి ఎదిగాడు. 2013, సెప్టెంబర్ 13, 14లో చెన్న య్‌లో జరిగినా జాతీయస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీల్లో కాంస్య పతకం సాధించా4డు.
- ఇదే సంవత్సరం అక్టోబర్ 21, 22లో బీహార్‌లోని బుద్ధగయాలో జరిగిన ఇంటర్నేషనల్ వాలీబాల్ టోర్నమెంటులో రజత పతకం గెలిచాడు.



కప్ప సాధించన జాతీయ జట్టులో బాబు

- 2014లో జరిగిన జాతీయ వాలీబాల్ టోర్నమెంటు లో బంగారు పతకం సాధించాడు.
- 2015 డిసెంబర్‌లో కోయంబత్తూరు జాతీయస్థాయి సిట్టింగ్ వాలీబాల్ పోటీల్లో తెలంగాణ జట్టుకు సార థిగా వ్యవహరించాడు.
- 2016, జనవరిలో శ్రీలంక రాజధాని కొంలబోలో జరిగిన అంతర్జాతీయ వాలీబాల్ పోటీల్లో జాతీయ క్రీడాకారుడిగా ఆడాడు. ఇప్పటి వరకు పలు టోర్న మెంటుల్లో పాల్గొని అనేక పథకాలు సాధించాడు.

ప్రోత్సాహం కరువైనా..

తల్లిదండ్రుల రొక్కాడితేగానీ డొక్క నిండదని తెలుసు. కుటుంబ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం కరువైనా అనుకున్న లక్ష్యానికి పేద రికం అడ్డుకాకూడదని అనుకున్నాడు. తాను కుటుంబానికి చేదోడువాదోడుగా నిలిచి తన సొంత ఖర్చులకు కొంత సంపాదించుకోవాలన్న తపన కలిగింది. ఏ పని చేయడం సాధ్యం కాదని తెలిసినా కూడా ఆటలు ఆడేందుకు వెళ్లేందుకు కావాల్సిన జేబు ఖర్చులకు గ్రామాల్లో బిల్డింగ్‌లకు పెయింట్ వేసే పనిని చేపట్టాడు. వచ్చిన డబ్బుల పోగు చేసుకుని ప్రయాణ వ్యయాలకు ఖర్చు చేసుకుంటున్నాడు. తెలంగాణ ప్రభుత్వం సాయం అందించాలని కోరుతున్నాడు.

పారా ఒలింపిక్ అధ్యక్షుడిగా ...

తెలంగాణ వాలీబాల్ పారా ఒలింపిక్ అసోషియే షన్‌లో జాయింట్ సెక్రటరీతోపాటు కెప్టెన్‌గా సింగారపు బాబు బాధ్యతలు వహిస్తున్నాడు. అంతేకాకుండా తెలంగాణ పారా ఒలింపిక్ అసోషియేషన్ జాయింట్ సెక్రటరీగా పదవిలో ఉన్నాడు. పదవులు ఉన్నా , ప్రాతినిధ్యం వహి స్తున్నా ప్రోత్సాహం లేకపోతే అన్నీ వట్టివే అని బాబు తెలిపాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందించి క్రీడాకారులకు బాసటగా నిలువాలని కోరుతున్నాడు.

ఆరు నెలల్లో జాతీయస్థాయికి

- స్కేటింగ్‌లో సత్తా చాటుతున్న హన్న ఎవ్లీస్



స్కేటింగ్ ప్రాక్టిస్ చేస్తున్న హన్న ఎవ్లీన్ మోతుపల్లి

కరీంనగర్ స్పోర్ట్స్: స్కేటింగ్ అనగానే అందిరికీ ఇదో క్రీడ అని మాత్రమే తెలుసు. టీవీల్లో చూసిన వారు సైతం కొంత మంది ఉన్నప్పటికీ స్వయంగా చూసినవారు చాలా తక్కువ. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలోని రోలార్ స్కేటింగ్ రింక్‌పై ఇటీవల పలువురు క్రీడాకారులు ప్రాక్టీస్ చేస్తు సందడి చేస్తున్నారు. అందరిలా స్కేటింగ్ ప్రాక్టీస్ చూసిన హన్న ఎవ్లిన్ మోతుపల్లి తల్లిదం డ్రుల ప్రోత్సాహంతో శిక్షణ తీసుకుని ఆరు నెల ల్లోనే జాతీయస్థాయికి ఎదిగింది.

హన్న ఎవ్లీన్ మోతుపల్లి నగరంలోని సెయింట్‌పాల్ స్కూల్‌లో నాలుగో తరగతి చదువు తోంది. తల్లిదండ్రులు లీనా ప్రియదర్శిని, రాజ్ కుమార్ ప్రోత్సహించడంతో పాటు కోచ్ మెలకువ లతో కేవలం 6 నెలల వ్యవధిలోనే ఐస్ స్కేటింగ్ లో జాతీయస్థాయికి ఎంపికైంది. ఢిల్లీలోని గుర్గావ్ లో ఈనెల 12 నుంచి 15 వరకు జరుగిన జాతీయ ఐస్ స్కేటింగ్ పోటీల్లో పాల్గొని సత్తా చాటి జిల్లా పేరును నిలిపింది.

అన్నిటా..

హన్న ఎవ్లీన్ మోతుపల్లిస్కేటింగ్ లోనే కాదు అటు చదువులోను, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్విజ్, వ్యాసరచన, తదితర వాటిలో సైతం రాణి స్తూ అన్ని రంగాలకు స్కూల్‌లో రోల్ మోడల్‌గా నిలుస్తుంది. స్కేటింగ్‌కు రాక ముందు స్విమ్మింగ్ చేరిన హన్న ఈత పోటీల్లోనూ పాల్గొంది.